విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆదివారం 24, మార్చి 2024 — 8 పేజీలు

చేనేత కుటుంబం ఆత్మహత్యకు కారకులైన

రెవిన్యూ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరంలో చేనేత కార్మికుడు పాల సుబ్బారావు, ఆయన భార్య పాల పద్మ, కూతురు పాల వినయ ఆత్మ హత్యకు పాల్పడటం చాలా బాధాకరమని మండల టీడీపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. వారిపేరుతో ఉన్న మూడు ఎకరాల భూమిని ఒంటిమిట్ట రెవిన్యూ అధికారులు ఆన్లైన్‌లో ఇతరుల పేరుతో మార్చారని అప్పుల బాధతో సదరు భూమిని అమ్ముకోవాలని ప్రయ త్నిస్తే కుదరలేదని దానితో మనస్తాపం చెంది ఆత్మ హత్యకు పాల్పడుతున్నట్టు సూయిసైడ్ నోట్ రాసినట్టు తెలిసిందన్నారు. ఇదేనిజమైతే ఒకరి పేరుతో ఉన్న భూమిని లంచం తీసుకొని ఇంకొకరి పేరుతో మార్చి ముగ్గురి మరణానికి కారణమైన రెవిన్యూ అధికారుల పైన కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను వారు డిమాండ్ చేసారు. మరణాలపైన పోలీస్ యంత్రాంగం సంపూర్ణ విచారణ చేసి కారకులపైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో అధ్యక్షుడు గజ్జల నర్సింహారెడ్డి, బీసీ నాయకులు ఆలూరు వెంకట సుబ్బయ్య, నామాల వెంకటయ్య, తెలుగుదేశం నాయకులు కొత్తపల్లి రమణ, మంట పంపల్లి కిరణ్ స్వామి, ఆంజనేయ రెడ్డి, నామాల వెంకట సుబ్బయ్య, సాదు శ్రీనివాసులు, ఆలూరు ప్రసా ద్, ఎంపీ కృష్ణ మూర్తి, ఎంపీ చిన్నరాజా, గోసంగి ఐవారయ్య, జానపాటి సుబ్బారాయుడు పాల్గొన్నారు.

ఎర్రచందనం పార్కును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి

విశాలాంధ్ర- రైల్వేకోడూరు : నియోజకవర్గం అసెంబ్లీ కేంద్రం రైల్వేకోడూరు పట్టణంలోని ఎర్రచందన పార్కును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయుటకు అన్ని విధాల చర్యలు తీసుకుం టున్నామని స్టేట్ అటవీశాఖ సిసిఎఫ్ నాగేశ్వరరావు పేర్కొ న్నారు. శనివారం జిల్లా అటవీ శాఖ అధికారి వివేక్, కోడూరు రేంజ్ ఎఫ్ఆర్ఓ రఘునాథరెడ్డి ఎర్రచందనం పార్కును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఎర్రచందనం పార్కును పర్యాటక కేం ద్రంగా ఏర్పాటు చేసేందుకు సాధ్యాసాధ్యాలను అన్ని కోణా లలో పరిశీలించి నివేదికలను సిద్ధం చేస్తున్నామన్నారు. మైసూరువారిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో 716 నెంబరు గల కడప రేణిగుంట జాతీయ రహదారి పక్కన శాంతినగర్ లో నుండి ఎర్రచందనం పార్క్ లోనికి వెళ్లేందుకు గతంలో రహదారి ఉండేదన్నారు.ఆ దారినే ప్రారంభించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అ రహ దారిని శాంతినగర్ వాసులు అడ్డుకుంటున్నారన్నారు. ఈ రహదారిపై సమీక్ష నిర్వహించి ఆ తరువాత తుది నిర్ణయం తీసుకుంటామన్నారు.ఏది ఏమైనప్పటికీ పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దుతామన్నారు.అందరి సహకారంతో ఎర్రచందనం అక్రమ రవాణాను నిరోధించేందుకు పక్కా ప్లాన్ గా ముందుకు వెళుతున్నామన్నారు. అటవీ శాఖ కూడా పటిష్ట చర్యలు చేపట్టిందన్నారు. అటవీ ప్రాంతంలో సిబ్బందిచే నిరంతరం కూంబింగ్ కొనసాగిస్తున్నామన్నారు.

వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

- నీటి సమస్య తలెత్తకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి
- ఉపాధి హామీ పనుల కల్పనపై ప్రత్యేక దృష్టి
- వాలంటీర్లు, కార్యదర్శులు ప్రచారాల్లో పాల్గొంటే చర్యలు
- జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ హెచ్చరిక

విశాలాంధ్ర-రాయ చోటి టౌన్: రానున్న వేసవిలో జిల్లాలో త్రాగునీటి ఎద్దడి నివారణకు యుద్ధ ప్రాతి పదికన చర్యలు తీసుకోవా లని... ఇందుకు తగిన కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ సంబంధిత అధికా రులను ఆదేశించారు. శనివారం రాయచోటి కలెక్టరేట్ నుండి రానున్న వేసవిలో జిల్లాలో నీటి ఎద్దడి నివారణకు తీసుకోవాల్సిన చర్య లు, ఉపాధి హామీ పనుల కల్పన, హౌసింగ్ మ్యాన్ డేస్, ఎన్నికల మోడల్ కోడ్ అమలు తదితర అంశాలపై ఆర్డీవోలు, ఎంపీడీఓలు, ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్, పంచాయితీ, ఉపాధి హామీ, మున్సిపల్ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి పలు అం శాలలో తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లాలో సిపిడబ్ల్యూఎస్, పిడబ్ల్యూఎస్, ఎంపీడబ్ల్యూ ఎస్ స్కీములు ఎన్ని, వాటి పరిస్థితి, ఎన్ని స్కీముల ద్వారా నీటి సరఫరా జరుగుతు న్నాయి, వాటికి గల నీటి సోర్స్, సోర్స్ లేనిచోట నీటి సరఫరాకు తీసుకున్న చర్యలు, ఎన్ని హ్యాబిటేషన్స్‌కు నీటి సరఫరా జరుగుతోంది, ఏ ఏ గ్రామాలలో నీటి ఎద్దడి ఉంది, జిల్లాలో ఉన్న బోర్లు, హ్యాండ్ పంప్స్ ఎన్ని, వాటిలో పనిచేస్తున్నవి ఎన్ని, మరమ్మ తులకు గురైనవి ఎన్ని, రీఛార్జ్ మరియు డిపెనింగ్ చేయాల్సినవి ఎన్ని, జల్జీవన్ మిషన్ కింద ఎన్ని పనులు చేపట్టారు, వాటిలో బోర్ వెల్స్ ఎన్ని, ఫిల్టర్ పాయింట్లు ఎన్ని, మండలంలో మంజూరు అయిన జేజేఎం పనులు ఎన్ని, ఎన్ని పనులను ప్రారంభించారు చేపట్టిన పనులు, వాటిలో పూర్తయినవి ఎన్ని, పూర్తయిన వాటి ద్వారా నీటి సరఫరా జరుగుతోందా... మొత్తంగా ఆర్డబ్ల్యూఎస్ పథకాల ద్వారా నీటి సరఫరా జరుగుతున్న స్కీములు ఎన్ని, వాటి సోర్స్, ఓహెచ్ఎస్ఆర్, డిస్ట్రిబ్యూషన్ జరుగు తున్నవి, రిపేర్ లో ఉన్నవి, డిఫాల్ట్ గురైనవి, ఎన్నింటికి రీచార్జ్ చేయాల్సి ఉంది, అలాగే జిల్లాలోని వెలిగల్లు, జరికోన ప్రాజె క్టుల నీటి సామర్థ్యం

2

అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు : మేడా

విశాలాంధ్ర-సిద్దవటం : పార్టీలకు అతీతంగా అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడమే సీఎం జగన్ లక్ష్యమని రాజ్యసభ సభ్యుడు మేడా రఘునాథ్ రెడ్డి, రాజంపేట వైఎస్ఆర్సీపీ నాయకుడు ఆకేపాటి అనీల్ కుమార్ రెడ్డిలు అన్నారు. సిద్దవటం మండలంలోని మాధ వరం-1 గ్రామ పంచాయతీ పరిదిలో ఉన్న పార్వతీపురంలో శనివారం వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు ఇల్లు ఇల్లు తిరిగి కరపత్రాలను అందిస్తూ రాజం పేట నియోజకవర్గం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, ఎం.పి. అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి లను ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి వారిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం చేశారు. అనంతరం వారు విలేక రులతో మాట్లాడుతూ ఈ ఐదు సంవత్సరాల్లో ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి ఒకే ఒక మాటను ధైర్యంగా చెపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ సిద్దవటం మండల ఇన్చార్జి మేడా మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి ఏకుల రాజేశ్వరిరెడ్డి, వైఎస్ఆర్సీపీ జిల్లా రైతు విభాగం జిల్లా కార్యదర్శి పల్లె సుబ్బరామిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు జ్యోతి వెంకట సుబ్బారెడ్డి, మైనార్టీసెల్ జిల్లా కార్యదర్శి వల్లిచాన్, మండల యూత్ కన్వీనర్ వావిళ్ల శ్రీనివాసులరెడ్డి, స్థానిక సర్పంచ్ జానకిరామయ్య, ఉప సర్పంచ్ సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ మేకపాటి సుబ్బారెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు శివయ్య, లక్ష్మిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ వెంకట్, పార్టీ నాయకులు అరవ నారాయణరెడ్డి, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువత భవితను చిదిపేస్తున్న జగన్ డ్రగ్ మాఫియా :చమర్తి జగన్మోహన్ రాజు

విశాలాంధ్ర -రాజంపేట: తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో దేశంలోనే మన రాష్ట్రం పెట్టుబడుల ఆకర్షణలో నెం -1 స్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ని,నేడు వైసీపీ ప్రభుత్వం గంజాయి,డ్రగ్స్ రవాణాలో నెం- 1 స్థానానికి చేర్చాడని,అలాగే విశాఖను రాష్ట్ర క్యాపిటల్ గా మారుస్తానని చెప్పి నేడు డ్రగ్స్ క్యాపిటల్ గా ఈ జగన్ రెడ్డి మార్చారని రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడినా దాని మూలాలు ఏపీలోనే దొరుకుతున్నాయని, దానికి కారణం కూడా ఈ వైసిపి ప్రభుత్వమేనన్నారు.కల్తీ మద్యం మాఫియాతో ఇన్నాళ్లు ప్రజల ప్రాణాలు నాశనం చేశారని వైసీపీ ప్రభుత్వ దోపిడీని యువత ప్రశ్నించకుండా,నిలదీయకుండా ఉండడం కోసం మత్తులో దించి గేమింగ్ క్యాసినోతో జాతిని నిర్వీర్యం చేస్తున్నాడని తల్లిదండ్రులకు కడుపు కోత మిగులుస్తున్నారని జగన్ మోహన్ రాజు ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో విజయవాడలోని ఆశి ట్రేడర్స్ పేరుతో ముంద్రా పోర్టులో 21 వేల కోట్ల హెరాయిన్ దిగుమతిలో కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్ర శేఖర్ రెడ్డి కీలకంగా వ్యవహరించారని ఈ సందర్భం గా ఆయన గుర్తు చేశారు.ఇప్పుడు ఏకంగా డ్రై ఈసెట్ తో కలిపి 50 వేల కోట్లు విలువైన 25 వేల కిలోల మార్ఫిన్,హెరాయిన్,యాంఫటేమిస్, మెస్కిలన్, వంటి భయంకర డ్రగ్స్ ఉన్నాయని సిబిఐ తన నివేదికలో పేర్కొనిందన్నారు.డ్రగ్స్ సీజ్ చేయడానికి వెళ్ళిన సమయంలో స్థానిక పోలీసులు తీవ్రంగా ప్రతి ఘటించారని సిబిఐ అధికారులు కూడా తమ ఎఫ్ఐ ఆర్‌లో పొందుపరిచారని,తాడేపల్లి ప్రమేయం లేకుండా సిబీఐ అధికారులను స్థానిక పోలీసులు అడ్డుకోగలరా? అంతేకాకుండా 16వ తేదీన కంటైనర్ వస్తే 20వ తేదీ

2

నైపుణ్యాలను ఒడిసిపడితే అవకాశాలు మీ ముంగిటే :డాక్టర్ వై.సురేష్‌రెడ్డి

విశాలాంధ్ర-కడప వైవీయూ : విద్యార్థి దశలో సమాజ అవసరాలకు తగ్గట్టు నైపుణ్యాలను, లోతైన జ్ఞానాన్ని , నైపుణ్యాలను ఒడిసి పడితే ఈ ప్రపంచమే మీది అవుతుందని న్యూఢిల్లీ ఎస్.ఆర్.ఎఫ్ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ వై. సురేష్ రెడ్డి అన్నారు. యోగి వేమన విశ్వ విద్యాలయం 18వ వ్యవస్థాపక దినోత్సవం, కళాశాల ఉత్సవం ఈ నెల 23వ తేదీ క్యాంపస్ లోని డా.ఎ.పి.జె. అబ్దుల్ కలాం సెంట్రల్ లైబ్రరీ భవన ప్రాంగణంలో వైవిఈ ఉపకుల పతి ఆచార్య చింత సుధాకర్ అధ్యక్షతన ప్రారంభమైంది. ముఖ్య అతిథి గా హాజరైన డాక్టర్ వై. సురేష్ రెడ్డి ప్రసంగిస్తూ నిన్నటి కంటే నేడు, నేటి కంటే రేపు మన ప్రగతి అభివృద్ధి దిశగా వెళుతుంటే మనకు ఉజ్వల భవిష్యత్తు సొంత మవుతుందని తెలిపారు. విశ్వవిద్యాలయాల నుంచి కేవలం సర్టిఫికెట్ తీసుకొని సమాజంలోకి వెళితే ఎలాంటి ప్రయోజనం లభించదన్నారు. వాటితో పాటు సబ్జెక్టులో లోతైన విషయ అవగాహన, నైపుణ్యతలను తీసుకువెళ్లినపుడు అవకాశాలు మీ ముంగిట వాలుతా యున్నారు. చిత్తూరు జిల్లా మారుమూల గ్రామమైన పూతలపట్టు లో పుట్టి ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్య వరకు ప్రభుత్వ విద్యాసంస్థల్లో తెలుగు మాధ్య మంలో చదివి దేశ రాజధాని ఢిల్లీలో ఏడాదికి రూ. కోటి రూపాయల వేతనం పొందే స్థాయికి చేరుకున్నా నంటే కేవలం నిరంతరం శ్రమించడం వల్లనే సాధ్యమైంది అన్నారు. ఉన్నత విద్య చదివే వారిలో బాలికల సంఖ్య ఎక్కువగా ఉండడం అభివృద్ధికి గొప్ప సూచికగా అభివర్ణించారు. వైవీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ చింతా సుధాకర్ అధ్యక్షత వహించి మాట్లాడగా చంద్రయాన్3 విజయాన్ని అందరం చూశామని సంతోషించామని దాని వెనుకబడిన ఇస్రో చైర్మన్ ఎస్వీ సోమనాథ్ అనారోగ్య సమస్యలను అధిగమించి ముందుకెళ్లడం ఉదాహరణలతో వివరించారు. వైవియూ పీజీ

2

వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

ఎంత ప్రస్తుతం ఉన్న నీటి నిల్వలు, ఆ ప్రాజెక్టుల ద్వారా త్రాగు సాగునీటికి వినియోగిస్తున్న నీటి శాతం తదితర అంశాలలో ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్, పంచాయతీ మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలతో సుదీర్ఘంగా చర్చించి ఆయా అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు జారీ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సిపిడబ్ల్యూఎస్ స్కీములన్నీ సక్రమంగా పని చేసేలా చూడండి. ఇతర మంచినీటి పథకాలకు మరమ్మత్తులు ఉంటే వెంటనే నిర్వహించాలి. నీటి ఎద్దడి గల ఆవాసాలను గుర్తించి నీటి సరఫరాకు తగు చర్యలు తీసుకోవాలి. మార్చి, ఏప్రిల్, మే, జూన్ మాసం ఆఖరి వరకు జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలి. నీటి సరఫరా అత్యంత ప్రాముఖ్యత కలిగిన పని కావున అవసరమైన చోట కొత్తగా చేపట్టే పనులకు సంబంధిత ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తెలిపి అనుమతి పొంది పనులు చేపట్టాలన్నారు. జిల్లాలో ఎక్కడ నీటి సమస్య తలెత్తకుండా ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో పర్యటించాలి. ఆర్డీవోలు తగిన పర్యవేక్షణ చేయాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా లేబర్ బడ్జెట్ మరియు సెల్ఫ్ ఆఫ్ వర్క్స్ ఆధారంగా కుటుంబాలకు మరియు వ్యక్తిగత కూలీలకు ఉపాధి పనులను విరివిగా కల్పించాలన్నారు. ముఖ్యంగా కరువు మండలాల్లో పనుల కల్పనపై దృష్టి కేంద్రీకరించాలి. ఉదయం 6 గంటలకే ఉపాధి హామీ పనులను ప్రారంభించాలి.కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభమవుతున్నందున లేఅవుట్ వారీగా, పంచాయతీ వారీగా పనులు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో అమలవుతున్న ఎన్నికల కోడ్ అంశంపై మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలన్నారు. ఇంకా ఎక్కడైనా పోస్టర్లు, బ్యానర్లు, గోడ రాతలు, లోగోలు ఉంటే తొలగించాలన్నారు. వాలంటీర్లు, కార్యదర్శులు రాజకీయ ప్రచారాలలో పాల్గొన్న రాదని... ఎవరైనా పాల్గొంటే తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలను ఆదేశించారు. ఎక్కడైనా చీరలు, ఇతర వస్తువులు పంపిణీ జరక్కుండా తగిన పర్యవేక్షణ చేయాలి. షాపులు, గోడౌన్లు, మార్కెట్ యార్డులను చీరలు, ఇతర వస్తువులు లాంటి వాటిని వాటిని నిల్వ చేశారేమోనని పరిశీలించాలన్నారు. రాజకీయ ప్రచారాలకు సువిధ, ఎన్ కో యాప్ ద్వారా తగిన అనుమతులు తీసుకోవాలి. ఐటీ అప్లికేషన్స్ను ప్రతిరోజు పరిశీలించి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలి. మండలాల వారీగా సివిజిల్, ఈఎస్ఎంఎస్, ఎన్ఫోర్స్మెంట్, సీజర్స్ పటిష్టంగా అమలు చేయాలి. తనిఖీ లను ముమ్మరం చేయాలన్నారు. ఏదైనా సమస్య ఏర్పడితే వెంటనే సంబంధిత ఆర్వో లేదా జిల్లా ఎన్నిసి నోడల్ అధికారిని సంప్రదించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డ్వామా పిడి మద్దిలేటి, ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్ ఎస్ఈలు ప్రసన్న కుమార్, వెంకట్రామయ్య, ఇరిగేషన్ డిఈ కృష్ణమూర్తి, డిపిఓ ధనలక్ష్మి, ఆర్డీవోలు రంగస్వామి, మోహన్ కుమార్, హరిప్రసాద్, ఎంపీడీవోలు, ఆయా శాఖల ఈఈ, డిఈ, ఏఈలు, ఏపీడీలు తదితరులు పాల్గొన్నారు.

జగన్ డ్రగ్ మాఫియా :చమర్తి జగన్మోహన్ రాజు

(మొదటి పేజీ తరువాయి)

వరకు సిబిఐ అధికారులను ఆంధ్రప్రదేశ్ పోలీసులు నిలువరించారని తెలియజేశారు. డ్రగ్స్ కుంభకోణంపై తాడేపల్లి హస్తం ఉందని,డ్రగ్స్ మాఫియా కుంభకోణంపై వైసీపీ నేతలు ఎందుకు తీవ్రంగా స్పందిస్తున్నారో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.జగన్మోహన్ రెడ్డికి సంబంధం లేకుండా ఎవరైనా ఇంత స్థాయిలో డ్రగ్స్ వ్యాపారం చేస్తే అవకాశం ఉందా ? జగన్ రెడ్డి యువతను డ్రగ్స్ మత్తులో ముంచి రాష్ట్రాన్ని లూటీ చేసే ప్రయత్నం చేస్తున్నాడని జగన్ మోహన్ రాజు విమర్శించారు.

హనుమనగుత్తిలో చైర్మన్ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని హనుమనగుత్తి గ్రామంలో శనివారం ఎర్ర గుంట్ల మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి ఎంపీగా అవినాష్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా సుధీర్‌రెడ్డిని గెలిపించాలని గ్రామస్తులను కోరారు. రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిని చేయడం ద్వారా వైసీపీ ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించాలని వినతి చేశారు. చైర్మన్‌కు గ్రామంలోని వైసీపీ శ్రేణులు సాదరస్వాగతం పలికారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రతి ఒక్కరినీ పలుకరిస్తూ ముందుకుసాగారు.

పాలగిరి ఖాజా ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రచారం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మున్సిపల్ పరిధిలోని 26వ వార్డు ఇన్‌చార్జ్ పాలగిరి ఖాజా ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రచారం నిర్వహించారు. 26వ వార్డులో ఇంటింటా ప్రచారంలో పాల్గొనడానికి విచ్చేసిన ఎమ్మెల్యే రాచమల్లును వార్డ్ ఇన్‌చార్జ్ పాలగిరి ఖాజా గజమాలతో సత్కరించారు. అనంతరం వార్డులో ప్రచారం నిర్వహించిన అనంతరం ఖాజా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ వార్డులో అభివృద్ధి, సంక్షేమం సమపాలల్లో వార్డు ప్రజలకు అందించామన్నారు. నా భార్య రమాదేవి వార్డు కౌన్సిలర్ అయినప్పటికి వార్డు ఇన్‌చార్జ్ పాలగిరి ఖాజా వార్డులోని ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలు తీర్చడంతోనే ప్రచారంలో ప్రజల నుంచి మంచి స్పందన లభించిందన్నారు. ప్రభుత్వ పథకాలు ద్వారా ప్రతి ఒక్కరూ లబ్ది పొందారని అన్నారు. గత ప్రభుత్వాలకు మా ప్రభుత్వానికి ప్రజలు బేరీజు వేసుకోవాలన్నారు. మా ప్రభుత్వం ద్వారా ప్రజలు లబ్ది పొంది ఉంటేనే జరగబోవు ఎన్నికలలో మా ప్రభుత్వానికి ప్రజలు ఆశీర్వదించి తిరిగి పట్టం కట్టాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో కౌన్సిలర్‌లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఎన్నికల నేపథ్యంలో పోలీసు మార్చ్‌పాస్ట్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జరుగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఓటర్లు అభద్రతకు గురికాకుండా, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకొనడానికి, వారికి భరోసా కల్పించేందుకు వీలుగా కలమల్ల ఎస్ఐ సంజీవరెడ్డి సారథ్యంలో శనివారం మార్చ్‌పాస్ట్ జరిగింది. స్టేషన్ పరిధిలోని చిన్నదండ్లూరు, కలమల్ల, మాలేపాడు, ఇల్లూరు గ్రామాలలో పోలీసు సిబ్బంది, ఎస్ఎస్‌పి బలగాలు మార్చ్‌పాస్ట్ చేపట్టారు. ఎస్ఐ మాట్లాడుతూ ఎక్కడైనా సమస్యాత్మక ఘటనలు చోటుచేసుకుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయా గ్రామాల ప్రజలకు సూచించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, కీలక ప్రదేశాల్లో అదనపు బలగాలతో బందోబస్తు నిర్వహిస్తామన్నారు. ఎన్నికలు శాంతియుత, ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు.

అవకాశాలు మీ ముంగిటే :డాక్టర్ వై.సురేష్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

కళాశాల, వైయస్సార్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్, వైవియూ రిజిస్ట్రార్ నివేదికలు ప్రగతిని తెలియజేస్తున్నాయని మరింత స్ఫూర్తితో భవిష్యత్తులో ముందుకు వెళ్లాల్సి ఉందన్నారు. బోధన, పరిశోధన, సేవలు విశ్వవిద్యాలయం ప్రధాన లక్ష్యాలని ఆ దిశగా విజయం సాధిస్తున్నామన్నారు. దీని వెనుక రాష్ట్ర గవర్నర్, రాష్ట్ర ప్రభుత్వ సహకారం ఉందన్నారు. ఇలానే అందరి కష్టపడితే న్యాక్ ఏ గ్రేడ్ నుంచి దేశస్థాయిలో ఉన్నతశ్రేణికి వెళ్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. భారత ప్రభుత్వం నిర్దేశించిన వికసిత్ భారత్ 2047 లక్ష్యాలలో భారతదేశం జ్ఞాన కేంద్రంగా మార్చడంలో ఈ తరం విద్యార్థులు పాటుపడాలన్నారు. తిరుపతి ఎస్వీయూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం 20-20 మొట్టమొదట అమలులోకి తెచ్చిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ గా గుర్తు చేశారు. 18 ఏళ్లలోనే వందేళ్ల కిందట ఏర్పాటు చేసిన విశ్వవిద్యాలయాలతో పోటీపడుతూ అద్వితీయమైన ప్రగతిని సాధిస్తున్న వైవియు పేరెంట్ యూనివర్సిటీ ఎస్వియు వైస్ ఛాన్సలర్‌గా తాను గర్విస్తున్నానన్నారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.రఘునాథ రెడ్డి విశ్వవిద్యాలయ ప్రగతి నివేదికను సమర్పించారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వై పి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ పరిపాలనాపరంగా వైవియు సాధించిన ప్రగతిని వివరించారు. పొద్దుటూరు వై వి యు డాక్టర్ వైయస్సార్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ నాగరాజు కళాశాల అభివృద్ధిని నివేదించారు. సైన్స్ డీన్ ఆచార్యకే కృష్ణారెడ్డి, అకడమిక్ అఫైర్స్ డీన్ ఆచార్య ఏజీ దాము, పాలక మండలి సభ్యురాలు డాక్టర్ ప్రమోద, సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఆచార్యపుత్తా పద్మ, హ్యూమానిటీస్ డీన్ ఆచార్య రామప్రసాద్ రెడ్డి, విద్యాలయ పాలక పాలక మండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి, ఆచార్య చంద్రమతి శంకర్, డాక్టర్ మాదక్క శ్రీలత, ముబీనా బేగం, వై వి యు వివిధ విభాగాల డైరెక్టర్లు ఆచార్య రమాదేవి, రాయలసీమ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ నాగుల అంకన్న, వైవియూ పూర్వపు ప్రధాన ఆచార్యులు సాంబ శివారెడ్డి, మాజీ రిజిస్ట్రార్ గులాబ్ తారిక్, టీచింగ్ స్టాఫ్, నాన్ టీచింగ్ స్టాఫ్, అకడమిక్ కన్సల్టెంట్స్, రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి మేమంతా సిద్ధం సభను విజయవంతం చేయాలి

కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చిన ఎమ్మెల్యే రాచమల్లు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఈనెల 27వ తేదిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రొద్దుటూరులో పాల్గొనే 'మేమంతా సిద్ధం' సభను విజయంతం చేయాలని వైకాపా నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం పాలిటెక్నిక్ కాలేజి ఎదురుగా ఉన్న మైదానంలో ఎమ్మెల్యే వైసీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లతో పాటు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఈనెల 27వ తేదిన ఇడుపులపాయలో ఉదయం 11గంటలకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి బస్సుయాత్ర ప్రారంభం అవుతుందని, సాయంత్రం 4గంటలకు ప్రొద్దుటూరులో బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. ఈ సభకు దాదాపు లక్ష మంది ప్రజలు హాజరౌతారని అన్నారు. సభను విజయవంతం చేసే దిశగా ప్రణాళిను రూపొందించుకొని నేటి ప్రజలు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు. అనంతరం సభకు సంబంధించిన గోడ పత్రాలను ఆయన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బి.లక్ష్మీదేవి నాగరాజు, ఆప్కాబ్‌చైర్మన్ మల్లెల ఝాన్సీరాణి, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డితో పాటు వైకాపా నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

PUBLIC NOTICE

It is hereby inform to the public that my client's bank rept. by: Branch Manager, HDB Financial Services, Kadapa, has intended to sanction loan (LAP) for below mentioned schedule property in favour of M. Deva Vara Prasad, S/o. M. Satyanadham. He lost his original link Doc. No.4050/1992 Dt.23.10.1992. Some where and not trace out as per Police certificate, issued by C.I (I- Town) P.S., Kadapa. So if anyone having objection against the property and same may be intimated to Branch Manager, HDB Financial Service, Kadapa within 7 days for compliance.

:: SCHEDULE::

The property is situated at YSR District. Kadapa Urban Sub-District. Kadapa Municipal corporation area limits, of Nagaraiupalli village fields in sy. no. 196/2 an extent Ac. 0.10 cents in this an extent of Ac. 0.05 cents or 242 so yards of residential building, in D.No.3/2040/1 of Raja Reddy street within the following **Boundaries:-** East : House of Shaik Kareemun. West: House of P. Sudharshanamma. North: public road. South : House of J. Suvarna

In this:- East - West : On both sides : 44 links or 8.85 Mtrs. North - south : On both sides : 113 links or 22.74 Mtrs.

In this:- East - West : On both sides : 23 feet or 7.01 Mtrs. North - south : On both sides : 35 feet or 10.67 Mtrs

G. VENKATESARA REDDY.
ADVOCATE. KADAPA
Cell: 9948092702

కోడ్ అతిక్రమిస్తే కేసులు నమోదు : సీఐ చిరంజీవి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పార్లమెంటు అసెంబ్లీ ఎన్నికలు కోడ్ అమల్లో ఉన్నందువల్ల కోడ్ అతిక్రమిస్తే కేసు నమోదు చేస్తామని పోరుమామిళ్ల సిఐ చిరంజీవి శనివారం విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సి.ఐ. చిరంజీవి మాట్లాడుతూ జెండాలు, ఫ్లెక్సీలు, స్టిక్కర్లు, గోడమీద రాతలు ఉండరాదన్నారు. ఎవరైనా అభిమానులు, పార్టీ నాయకులు గానీ అభ్యర్థులు గాని తమ ఇంటిపై జెండా పెట్టుకోవాలంటే ఆర్.ఓ దగ్గర పర్మిషన్ తీసుకోవాలన్నారు. పెళ్లిళ్లు, ఫంక్షన్లకు తప్పనిసరిగా పర్మిషన్ తీసుకోవాలని తెలిపారు. ఏ వ్యక్తి అయినా రూ.50 వేల కన్నా మించి దగ్గర ఉంచుకుంటే సీజ్ చేస్తామన్నారు. ఎన్నికల ప్రచార వాహనాల్లో ఎన్నికల సామాగ్రికి సంబంధించి ఆర్ఓ పర్మిషన్ తప్పకుండా ఉండాలన్నారు. ఎన్నికల ప్రచారంలో పార్టీల తరపున ప్రభుత్వ ఉద్యోగులు గాని సచివాల ఉద్యోగులు గాని వాలంటరీ గాని పనిచేసిన రాజకీయ పార్టీ నాయకులు వెంట ఉన్నా కేసులు నమోదు చేస్తామన్నారు. వివాహిత మహిళలు 500 గ్రాముల వరకు బంగారు నగలు ధరించవచ్చున్నారు. పెళ్లిగాని మహిళలు 250 గ్రాములు మాత్రమే ఉండవ చ్చున్నారు. పది లక్షల రూపాయల నగదు పట్టు పడితే వాటిని ఇన్‌కమ్‌ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌కు అప్పగిస్తామన్నారు. లక్ష రూపాయలు కలిగి ఉంటే దానికి ఒక ప్రత్యేక బృందం ఉంటుందని వారి దగ్గర సరైన ఆధారాలు చూపించాలన్నారు. పోలింగ్ స్టేషన్, ప్రార్థనా స్థలాలు, దేవాలయాలు, చర్చిలకు 100గజాల దూరంలో ప్రచారాలు నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐడబ్ల్యు రవికుమార్, కానిస్టేబుల్ రవితేజ, హోంగార్డు శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏపీ మోడల్ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : లక్కిరెడ్డిపల్లిలోని ఏపీ మోడల్ కాలేజీలో 2024 -25 విద్యా సంవత్సరానికి సంబంధించిన 10వ తరగతి ఉత్తీర్ణులైన వారు ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆన్‌లైన్ ద్వారా చేసుకోవచ్చని ప్రిన్సిపాల్ కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీ మోడల్ స్కూల్లో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసిన వారు ఇంటర్ మొదటి సంవత్సరం బైపిసి,ఎంపీసీ, ఎంఇసి, సిఇసి గ్రూపుల్లో ప్రవేశం కొరకు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. ఏపీ మోడల్ కాలేజీలో ఉచితంగా ఆంగ్ల విద్యా బోధన ఉంటుందని ఎలాంటి ఫీజులు ఉండవని ప్రతి విద్యార్థి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. బాలికలకు ప్రత్యేక హాస్టల్ వసతి కలదని ఆయన తెలియజేశారు. ఆసక్తిగల విద్యార్థులు పూర్తి చేసిన దరఖాస్తులు ఏపీ మోడల్ స్కూల్‌లో అప్పజెప్పాలి అన్నారు.

మౌలిక వసతులు ఎక్కడ..?

శని త్రయోదశి సందర్భంగా భక్తులు మండిపాటు

విశాలాంధ్ర- సిద్ధవటం : సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ కనుమలోపల్లి వద్ద వెలిసిన మందగిరి శనీశ్వర స్వామి ఆలయంలో శని త్రయోదశి సందర్భంగా భక్తులు జిల్లా నలుమూలల నుండి తండోప దండలుగా భక్తులు క్యూ లైన్ లో చేరుకున్నారు. సర్వదర్శనం క్యూలైన్ నిలుపుదల చేసి 150 రూపాయలు డబ్బులు తీసుకొని గంటల తరబడి వేచి ఉన్నామని బడా బాబులకు, వివిధ పార్టీల ప్రజాప్రతినిధులకు ఉచితంగా వేరే లైన్లో పంపిస్తూ మా దగ్గర డబ్బులు తీసుకుని భక్తులు మనోభావాలు దెబ్బ తినే విధంగా ఆలయ ట్రస్టు భక్తులకు ఎటువంటి సౌకర్యాలు చేయలేదని శనీశ్వర స్వామి భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. సీరియల్ నెంబర్ లేకుండా దర్శనం టికెట్ ఒక పేపర్లో రాసి పంపిస్తున్నారని ఈ డబ్బులు ఎక్కడికెళ్తున్నాయో అంటూ భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

మరోమారు సేవకు అవకాశం కల్పించండి :ఎమ్మెల్యే డా.సుధీర్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేయడం ద్వారా మరోమారు సేవ చేసేందుకు అవకాశం కల్పించాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శనివారం ముద్దనూరు మండల పరిధిలోని మాదన్నగారిపల్లె, కోనాపురం, కాండ్లోపల్లె, కొలవలి, సోంపల్లె గ్రామాలలో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం ద్వారా మేలు జరిగినట్లు భావిస్తే ఎంపీగా అవినాష్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా తనను మరోమారు గెలిపించి వైసీపీ ప్రభుత్వ ఏర్పాటుకు బాటలు వేయాలని విజ్ఞప్తి చేశారు.

వైయస్ కుటుంబ సభ్యుల వెన్నంటే ఆర్య వైశ్యులు

విశాలాంధ్రం - పులివెందుల : ఆర్య వైశ్యులందరూ వైయస్ కుటుంబ సభ్యులు వెన్నంటే ఉంటారని ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు రవికుమార్ పేర్కొన్నారు. ఎన్నో తరాలుగా ఆర్యవైశ్యులు వైయస్ కుటుంబీకులనే నమ్ముకొని జీవిస్తున్నామని మాకు ఏ కష్టం వచ్చినా పిలిస్తే చిన్నపిల్లల మా వెనకబడి వచ్చేవారు వైయస్ కుటుంబీకులే అని జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు కొత్త రవి కుమార్ ట్రెజరర్ గంగాధర, వాసవి క్లబ్ అధ్యక్షుడు మహేంద్ర, జిల్లా వాసవి క్లబ్ కోఆర్డినేటర్ దినేష్ కుమార్ లు అన్నారు. శనివారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టిడిపి నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్ల మధు సుధన్ రెడ్డి ఆర్యవైశ్యులకు ఇంతవరకు ఏమీ పదవులు ఇవ్వలేదని అనడం ఆశాస్పదంగా ఉందన్నారు. ఇప్పుడు 2వ వార్డకౌన్సిలర్ మిట్ట గంగా లక్ష్మి కి ఇవ్వడం నీకు కనిపించలేదా అన్నారు. మార్కెట్ యార్డులో ఆర్యవైశ్యులకు పదవులు ఇచ్చిన సంగతి నీకు తెలియదా అని తెలియకుంటే తెలుసుకొని మాటాడాలని వారన్నారు. అలాగే గండి ఆంజనేయ స్వామి దేవస్థానంలో పులివెందుల ఆర్యవైశ్యులకు కూడా పదవులు ఇచ్చిన ఘనత వైయస్ కుటుంబీకులదే అని ఆ విషయం నీకు తెలియకుంటే తెలుసుకొని మాట్లాడాలని వారన్నారు. సెంటర్ బోలె వార్డులో ఒకప్పుడు ఇంటి ముందర ఉన్న మెటుకులు ఎక్కాలంటే చాలా ఇబ్బందిగా ఉండేదని సెంటర్ బోలో వార్డు వేయడంతో ఇంటిలోకి వెళ్లేందుకు కూడా చాలా సులభతరం అయిందని ఆర్యవైశ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు వారు అన్నారు. వాసవి ఫంక్షన్ హాల్ ప్రహరీ గోడకు దాదాపు కోటి రూపాయలు పైన ఇవ్వడం జరిగిందన్నారు. ఆర్యవైశ్యులకు ఎక్కడ లేని విధంగా ప్రత్యేకంగా పులివెందులకు ఆర్యవైశ్య కాలనీ కట్టించి అక్కడ లక్ష్మీనరసింహస్వామి గుడిని కూడా నిర్మించి ఇవ్వడం జరిగిందన్నారు. వైఎస్ కుటుంబంకులను ఆర్యవైశ్యులు ఎప్పుడు మర్చిపోరని వైయస్ కుటుంబం వెనకలే ఆర్యవైశ్యులు నడుస్తామని, ఉంటామని వారుఅన్నారు. సెంట్రల్ బోలె వార్డు పనులు జరిగేటప్పుడు మాకు ఎలాంటి ఇబ్బంది జరగలేదన్నారు. వైయస్ కుటుంబీకులకు ఆర్యవైశ్యులపై ఎంత ప్రేమ చూపిస్తున్నారో ఇవన్నీ చూస్తే అర్థమవుతుంది అన్నారు. ఏదైనా మాట్లాడేటప్పుడు తెలుసుకొని మాట్లాడాలని వారు ఇతవు పలికారు. అంతేకాకుండా ఆర్యవైశ్యులకు ఎన్నో పదవులు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ఘనత కూడా వారికే దక్కుతుందన్నారు.

ప్రతి సచివాలయంలో ఎన్నికల నిబంధనలు పాటించండి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండలంలో ఉన్న ప్రతి పోలింగ్ కేంద్రంలో సచివాలయం పరిధిలో ఉన్న అధికారులు ఎన్నికల నిబంధనలను పాటించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ సచివాలయం సెక్రటరీలకు, బీఎల్ఓలకు అవగాహణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రతి సచివాలయం పరిధిలో ఎన్నికల నిబంధనలను పాటించాలని రాష్ట్ర ఎన్నికల కమీషనర్ ఆదేశాల మేరకు జిల్లా ఎన్నికల అధికారి ఉత్తర్వుల మేరకు మండలంలో ఉన్న ప్రతి పంచాయతీలో ఎన్నికల నిబంధణలు పాటించే విధంద చూడాలని, పోస్టర్లు కానీ, పార్టీల జెండాలు కానీ ఉండకుండా చూడాలని, ఎవరైన నిబంధనలను వ్యతిరేకించిన వారిపై చర్యలు ఉంటాయని, కంప్యూటర్‌లలో రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన ఫోటోస్ కానీ ఉండకూడదు అని, ప్రతి కార్యదర్శి నిబంధనలు పాటించేవిధంగా చూడాలన్నారు. కొన్ని మారుమూల గ్రామాలలో పార్టీ జెండాలు, అక్కడక్కడ పోస్టర్లు ఉంటాయని పరిశీలన చేసుకోవాలని ఆయన సూచించారు. జరగబోయే ఎన్నికలను ఉద్దేశించి ప్రతి అధికారి అందుబాటులో ఉండాలని వారు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆగిపోయిన ఇసుక తవ్వకాలు

విశాలాంధ్ర-కొండాపురం: మండలంలోని ఏటూరు గ్రామ సమీపంలో గల చిత్రావతి నదిలో గత కొంత కాలంగా కొనసాగుతున్న ఇసుక తవ్వకాలు శనివారం నుండి నిలిచిపోయాయి. గతంలో ఇసుక తవ్వకాలలో రవాణాలో అక్రమాలు జరుగుతున్నాయని తెలుగుదేశం, బీజేపీ, జనసేన, ప్రజాసంఘాలు ఎన్నో సార్లు అధికారులకు విన్నవించినప్పటికి ఏ ఒక్క అధికారి స్పందించిన పాపాన పోలేదు. చివరికి న్యాయస్థానాలు, ఎన్‌జీటి జోక్యం చేసుకొని ఇసుక అక్రమ తవ్వకాలు నిలిపివేయాలని పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించిన ప్రభుత్వంలో చలనం లేదు. ఇసుక రవాణా యదేచ్ఛగా కొనసాగుతూ ఉండేది. కొన్ని చోట్ల అడ్డువచ్చిన నాయకులపైన, అధికారులపైన కూడ దాడులు జరగడం తిరిగి వారిపైనే కేసులు నమోదుచేయడం వంటి సంఘటనలు రాష్ట్రంలో చోటుచేసుకునేవి. 2024సార్వత్రిక ఎన్నికలకు ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో పలు అభ్యంతరాలను పరిగణలోకి తీసుకున్న ఎన్నికల కమీషన్ ఇసుక తవ్వకాలపై అధికారులను నివేదికలో అడిగినట్లు సమాచారం అందడంతో హుటాహుటీనా ఇసుక తవ్వకాలు నిలిచిపోయినట్లు మండల వ్యాప్తంగా చర్చనీయాంశం అయ్యాయి. నదిలో నుండి భారీ ప్రొక్లైన్స్, టిప్పర్లు, అక్కడ పనిచేస్తున్న సిబ్బంది మొత్తం గంటల వ్యవధిలోనే ఖాళీ చేసి బయటికి వెళ్లారు. దీంతో గతంలో అనుమతులు ఉన్నాయని చెప్పుకునే వారు ఇప్పుడు అనుమతులు ఏమయ్యాయి అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇన్ని రోజులు జరిగినది అక్రమ రవాణే అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

డెకరేటర్స్ నుండి టెండర్స్ ఆహ్వానం

విశాలాంధ్ర -కడప : కడప నగరంలోని ఉమేష్ చంద్ర కళ్యాణమండపం సంబంధించి డెకరేటర్ల నుండి రహస్య టెండర్స్ ను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ ఒక ప్రకటనలో తెలిపారు, 2024-25 సంవత్సరమునకు గాను ఈ టెండర్స్ పెన్నార్ కాన్ఫరెన్స్ హాల్ నందు మార్చి 22 నుండి మార్చి 29 వ తేది వరకు ప్రతి రోజు ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 5గంటలకు టెండర్ బాక్స్ రహస్య టెండర్ సీల్డ్ కవర్స్ వేయాలన్నారు. ఈ టెండర్స్ నందు డెకరేషన్ కాంట్రాక్టర్స్ కనపరిచిన మొత్తం అమౌంట్ కళ్యాణమండపం కమిటీ మెంబర్స్ కు అంగికారమవ్వాలి అని తెలిపారు,అట్లు లేనియెడల సదరు టెండర్స్ రద్దుపరచి మార్చి 30వ తేదిన ఉదయం 10.00 గంటలకు కడప జిల్లా పోలీస్ కార్యాలయం లోని పెన్నార్ కాన్ఫరెన్స్ హాల్ నందు బహిరంగ వేలం పాట నిర్వహించబడును అని తెలిపారు.

సంప్రదాయబద్ధంగా గంగమ్మకు పూజలు

విశాలాంధ్ర -సుండుపల్లె : మండల కేంద్రంలోని బండ కాడ ఈ డి గ పల్లి వద్ద వెలసి ఉన్న గంగమ్మ ఆలయంలో తిరుణాల ఉత్సవాల భాగంగా అమ్మవారికి సాంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు శుక్రవారం రాత్రి అమ్మవారిని గ్రామంలోని పురవీధుల్లో అంగరంగ వైభవంగా మేళ తాళాలు భాజా భజంత్రీల మధ్య బాణసంచా కాలుస్తూ ఊరేగింపు నిర్వహించారు అనంతరం జాగారం చేపట్టారు శనివారం ఉదయం సాంప్రదాయ బద్ధంగా 108 పళ్లెంలలో ప్రసాదాన్ని అమ్మవారికి నైవేద్యంగా వండి పెట్టి ప్రత్యేక పూజలు అభిషేకంలో నిర్వహించారు సాయంత్రం భజన కార్యక్రమాలు చేపట్టారు ఈ సందర్భంగా గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకోవడంతోపాటు పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు

అభిమానులు, కార్యకర్తల అభీష్టమే నా నిర్ణయం :ఆత్మీయ సమావేశంలో కొనిరెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: అభిమానులు, కార్యకర్తల అభీష్టం మేరకు నిర్ణయం తీసుకుంటానని కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి పేర్కొన్నారు. శనివారం కొర్రపాడు రోడ్డులోని శివచంద్రారెడ్డి ఆయిల్ మిల్‌లో అభిమానులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రేస్ పార్టీకోసం ఎంతో కష్టపడ్డాం అని, పనిచేసి అధికారంలోకి రావడానికి ఎంతో కృషి చేశామన్నారు. ఎమ్మెల్యేను గెలిపించిన తమకు అన్యాయం జరిగిందన్నారు. వైసీపీ పార్టీలో కొనసాగాలా లేదా అన్న విశయం అభిమానులు, కార్యకర్తల సూచనల మేరకు నిర్ణయం తీసుకుంటాం అన్నారు. 5వ వార్డు కౌన్సిలర్ మురళీధర్ రెడ్డి, 13వ వార్డు కౌన్సిలర్ ఇర్ఫాన్ బాష మాట్లాడుతూ ఎమ్మెల్యే రాచమల్లుకు సహకరించేది లేదని, ఈ విశయం అధిష్టాణం దృష్టికి తీసుకువెల్లడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు, రేపు అందుబాటులో ఇంటిపన్నుల వసూలు కేంద్రం

– రాయచోటి మున్సిపల్ కమీషనర్ వాసు బాబు

విశాలాంధ్ర-రాయచోటి:నేడు ఆదివారం, రేపు హెూలీ సెలవు దినాలు అయినప్పటికీ ఆర్థిక సంవత్సరం ముగింపు సందర్భంగా ప్రజల సౌకర్యార్థం మున్సిపల్ కార్యాలయంలో ఇంటి పన్నుల వసూలు కేంద్రం అందుబాటులో ఉంటుందని మునిసిపలం కమీషనర్ వాసుబాబు ఒక ప్రకట నలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వార్డు సచివాలయములలో కూడా ఇంటి,నీటి,ఖాళీ జాగా పన్నులు చెల్లించి రసీదు పొందవచ్చన్నారు. ఈ అవకాశం మార్చి 31 వరకు మాత్రమే కలదన్నారు. పుర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వైసీపీ బీసీ, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శుల నియామకం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్ల గ్రామంలో ఇటీవల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా బిసి సెల్ ప్రధాన కార్యదర్శిగా దేరంగుల గురయ్యను, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా కె. బాబును నియమించిన సందర్భంగా ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి వారి స్వగృహంలో వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, మండల ఉపాధ్యక్షులు సి.భాష, చెన్ను రాజశేఖర్, జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి హుస్సేన్ పీరా, వార్డ్ మెంబర్ రఘునాథరెడ్డి, సర్పంచ్ కృష్ణారెడ్డి, ఓబయ్య, లక్కినేని ఓబయ్య, పూల నాయబ్, వార్డు నెంబర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగార్జున్ రెడ్డి, జెడ్పిటిసి రాజీవ్ భాషా మాట్లాడుతూ పార్టీకి బాగా పనిచేసిన వారికి ఎప్పటికీ గుర్తింపు ఉంటుందన్నారు. వచ్చే ఎన్నికల్లో జగనన్నను రెండవసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. సచివాలయం ప్రజలకు మంచి సేవలు అందిస్తున్నారని విద్య, వైద్యం, వ్యవసాయ రంగంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉన్నదని గత ప్రభుత్వంలో చంద్రబాబు 660 హామీ ఇచ్చి ఏ ఒక్కటి పూర్తిగా నెరవేర్చలేదని ఇప్పుడు జగన్ అన్న ఎలక్షన్లకు ముందు ఇచ్చిన హామీలన్నీ నూటికి 99 శాతం పూర్తి చేయడం జరిగిందని ఇప్పుడు తెలుగుదేశం జనసేన బిజెపి జగనన్న ముఖ్యమంత్రి కాకుండా చేయాలన్న ఉద్దేశంతో వారు ఉన్నారని వారు తప్పుడు ప్రచారంతో లేని పోని ఆరోపణలు చేస్తున్నారని ప్రజలు ఎవరు నమ్మరని అన్నారు.

ఎన్నికల నియమావళి ప్రతి ఒక్కరూ పాటించాలి

– జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరూ ఎంసిసి నిబంధనలు తప్పక పాటించాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ రాజకీయ పార్టీ నాయకులకు సూచించారు. శనివారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ వివిధ రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే సాధారణ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎం సి సి నిబంధనలు పాటించని వారిపై చర్యలు తప్పవన్నారు. ఎన్నికలకు సంబంధించి ఏ పని చేయాలన్నా తప్పకుండా పర్మిషన్ ఉండాలన్నారు. కుల, మత, ప్రాంతీయపరమైన విద్వేషాలు చేయడం, రెచ్చగొట్టేలా రాజకీయనేతలు ప్రవర్తించడం, మసీదులు, చర్చిలు, దేవాలయాలు, ఇతర ప్రార్థన స్థలాల్లో ఎన్నికల ప్రచారం చేయడం, అనుమతి లేకుండా బ్యానర్లు కట్టడం,లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేయడం, డబ్బులు పంపిణీ చేయడం, గోడలపై నినాదాలు రాయడం, పోస్టర్లు అతికించడం, వంటివి నిషిద్ధమన్నారు. ఎన్నికల కమిషన్ ఎప్పటికప్పుడు జారీ చేసే నిబంధనలను చక్కగా అవగాహన చేసుకుని నిర్దేశిత సమయంలోనే పనులు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా ఎంసిసి వైలేషన్స్ జరిగినట్లు తమ దృష్టికి వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామస్థాయిలో రాజకీయ పార్టీలకు సంబంధించి బ్యానర్లు పెక్సీలు కటౌట్స్ పర్మిషన్ లేకుండా ఉండకూడదన్నారు. అంగన్వాడీ వర్కర్లు, ఆశ వర్కర్లు ఆర్పీలు, వాలంటీర్లు రాజకీయ పార్టీ నాయకుల వెంట ర్యాలీలలో,ప్రచార కార్యక్రమాలలో పాల్గొనకుండా చూడాలని,ఎవ్వరైనా పాల్గొంటే వారిని వెంటనే సస్పెండ్ చేయడం జరుగుతుందన్నారు. ఓటర్ జాబితాకు సంబంధించి వచ్చిన అన్ని ఫార్మ్లు త్వరితగతిన పరిష్కరించాలన్నారు. పత్రికలలో వచ్చే అడ్వర్స్ న్యూస్ పై సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలన్నారు. ప్రతి ఒక్కరు సి విజిల్ యాప్ డౌన్లోడ్ చేసుకుని ఎన్నికలకు సంబంధించి ఎక్కడి నుంచి అయినా ఫిర్యాదు చేయవచ్చునన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు క్యాంపెయిన్, ర్యాలీకి సంబంధించి, వెహికల్, లౌడ్ స్పీకర్, స్కూల్ గ్రౌండ్, ఫ్లాగ్స్, బైక్ ర్యాలీకి సంబంధించి అనుమతి కోసం సువిధ యాప్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లాలో ఎన్నికల ఫిర్యాదులు మరియు ఇతర వివరాల కోసం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ (1800 425 7090) కు ఫోన్ చేయాలన్నారు. జిల్లాల పని చేస్తున్న ఎన్నికల నిర్వహణ అధికారులు ఈ ఎన్నికలను ఛాలెంజ్గా తీసుకొని ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణ, ఆర్ వో లు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి సాయి సాంకేతిక -2కె24 టెక్నికల్ సింపోజియం నిర్వహణ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నాడు నేషనల్ లెవెల్ టెక్నికల్ సింపోజియం సాయి సాంకేతిక - 2కె24 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన యోగివేమన యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.శ్రీధర్ బాబు, విశిష్ట అతిథిగా అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె. చంద్రమోహన్, శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సదస్సుకు ఉమ్మడి కడప చిత్తూరు జిల్లాల వివిధ ఇంజనీరింగ్ కళాశాల నుండి 32 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులకు మొదటి సంవత్సరం తరగతుల ప్రాముఖ్యతను వివరిస్తూ గణితం అన్ని ఇంజనీరింగ్ విభాగాలకు మూలమని కావున గణిత శాస్త్రం పై పట్టు సాధిస్తే సాఫ్ట్వేర్ రంగం, వివిధ ఉద్యోగ పోటీ పరీక్షలలో రాణించగలుగుతారని అభిప్రాయపడ్డారు. డాక్టర్ కే. చంద్రమోహన్ మాట్లాడుతూ ఇలాంటి జాతీయస్థాయి టెక్నికల్ సింపోజియం, పేపర్ ప్రెజెంటేషన్, క్విజ్ లాంటి పోటీలలో పాల్గొనడం వలన ప్రతిభ మరింత మెరుగుపడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ సదస్సు కన్వీనర్ ఎం సుధాకర్ రెడ్డి, డాక్టర్ నాగేంద్ర మాట్లాడుతూ మొదటి సంవత్సరం నుండి ఇటువంటి టెక్నికల్ సింపోజియం నందు పాల్గొనడం వలన భావ ప్రకటన స్వేచ్ఛ పెంపొందించుకుని వివిధ అంశాలపై అవగాహన పెంచుకుని కమ్యూనికేషన్ స్కిల్స్ పై పట్టు సాధించగలరని తెలిపారు .ఈ సింపోసియం నందు మాథెమాటిక్స్, ఫిజిక్స్ ,కెమిస్ట్రీ మరియు ఇంగ్లీష్ విభాగాల యందు 120 పత్రాలను విద్యార్థిని విద్యార్థులు సమర్పించారు. ఫిజిక్స్ విభాగంలో ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల కు చెందిన సి .నందకిషోర్ జి .అనిల్ కుమార్ మొదటి బహుమతి, శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన కే. జ్యోష్ణ, రోహిణి రెండవ స్థానం, ఇంగ్లీష్ విభాగంలో శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఏ. అఫియా సుల్తానా మొదటి స్థానం, సి జయ ప్రకాష్ రెడ్డి మరియు దామోదర్ రెండవ స్థానం, ఇంజనీరింగ్ మ్యాథమెటిక్స్ విభాగము నందు శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల నుండి ఎం. హిబా ఫాతిమా మొదటి స్థానం అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల కు చెందిన ఎం. బృంద, కే. రెడ్డమ్మ రెండవ స్థానం, ఇంజనీరింగ్ కెమిస్ట్రీ విభాగం నందు శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల నుండి ఎం. సాయి దీప్న మొదటి స్థానం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల నుండి బి .హర్షవర్ధన్ మరియు కే. చైతన్య రెండవ స్థానం కైవసం చేసుకున్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలను బహూకరించారు .ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర – రైల్వేకోడూరు : మండలంలో జరుగుతున్న బ్రిడ్జీలను శనివారం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పరిశీలించారు. రైల్వే నిధులు రూ.15 కోట్లతో పాత రైల్వేగేటు వద్ద జరుగుతున్న రైల్వే అండర్ బ్రిడ్జి పనులను, కోడూరు రెడ్డివారిపల్లి మధ్య గుంజనపై రూ.13 కోట్ల తో జరుగుతున్న బ్రిడ్జి నిర్మాణ పనులను ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు బ్రిడ్జిల పనులు త్వరగా పూర్తి చేసి ప్రజల ఇబ్బందులు తొలగించాలని సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. రైల్వే బోర్డు మెంబర్ భరత్ కుమార్ రెడ్డి, ఎంపిటిసి పందేటి జనార్దన్ రాజు, చిట్వేల్ మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులు రెడ్డి, బొజ్జావారిపల్లి గ్రామపంచాయితీ ఉప సర్పంచ్ దాడిశెట్టి సిద్ధూ, వైసిపి నాయకులు తొండం రాజేంద్ర, సింగమాల రాజగోపాల్,సత్యాల చంగల్ రాయులు, తదితరులు ఎమ్మెల్యే వెంట పరిశీలన కార్యక్రమంలో పాల్గొన్నారు..

నేడు దర్గా గంధ మహోత్సవం

విశాలాంధ్ర-రామాపురం : మండలం లోని నీలకంఠ రావుపేట గ్రామ సమీపంలోని దర్బార్ సాయి నగరంలో వెలసిన దర్గా వద్ద ఉరుసు మహెూత్సవాలు నేటి నుంచి ప్రారంభమవుతాయని ఆలయ కమిటీ సభ్యుడు సత్యమయ్య స్వామి, శంకరయ్య స్వామీజీలు చెప్పారు. సద్గురు హజరత్ దర్బార్ ఆలీ షా వలి రహంతుల్లా అలైబాబా జలీల్ మస్తాన్వలి బాబాల ఉరుసు మహోత్సవాలు ప్రతి ఏటా హెూలీ పండుగ రోజు నుండి ప్రారంభమవుతాయని నేడు దర్గా వద్ద గంధం మహెూత్సవం జరుగుతుందని 25వ తేదీ సోమవారం నాడు జండా మేరవని అదే రోజు రాత్రి బెంగళూరు వారిచే పెద్ద ఖవాలీ జరుగుతుందని మంగళవారం తహలీల్ మహా నైవేద్యం ఇవ్వబడుతుందని చెప్పారు. ఈ ఉరుసు మహెూత్సవాలకు హిందూ ముస్లిం అనే తేడా లేకుండా చుట్టుపక్కల గ్రామస్తులే కాకుండా మండల ప్రజలు జిల్లా ప్రజలు ఇతర రాష్ట్రాల నుంచి కూడా ఈ ఉరుసు మహెూత్సవానికి పెద్ద సంఖ్యలో పాల్గొంటారు. దర్గా వద్ద ఉచిత పాఠశాలను ఏర్పాటు చేయడం పేద విద్యార్థులకు ఉచితంగా పాఠశాల విద్య అందిస్తున్నారు. అంతే కాకుండా ఉత్తమ విద్యార్థులకు పారితోషికం కూడా దర్గా నుంచి ఇస్తున్నారు. ఈ ఊరుసులో చాలా మంది జెండా మెరవణతో వచ్చి జెండాను ఉరుసు వద్ద మొక్కుబడిగా నిలుపుతారు. అంతేకాకుండా వచ్చిన భక్తులకు ఉచిత అన్నదాన కార్య క్రమాలు చేస్తారు ముందు జాగ్రత్త చర్యలు అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా ఉరుసులో బందోబస్తు ఏర్పాటు వేయడం రామాపురం ఎస్ఐ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. వచ్చిన భ క్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

ఆత్మరక్షణపై ఎన్ఎస్ఎస్ అవగాహన

విశాలాంధ్ర -రాజంపేట: స్థానిక అన్నమాచార్య ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ బృందం వారు గత ఐదు రోజులుగా చేస్తున్న ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ సందర్భంగా శనివారం ఎన్ఎస్ఎస్ కార్యక్రమం అధికారి ఆయన మిస్టర్ వై ప్రదీప్ కుమార్ వారి బృందము థైక్వాండ మాస్టర్‌చే పాఠశాల విద్యార్థులకు ఆత్మరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. టైక్వాండ మాస్టర్ వలిమి సుధాకర్ విద్యార్థులను ఉద్దేశిస్తూ ఆత్మ రక్షణకై పలు సూచనలు చేసి వాటిని ఆ వ్యాయామాలను విద్యార్థులచే తిరిగి ప్రాక్టీస్ చేయించారు. పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులందరికీ కొన్ని ఆటలు కార్యక్రమాలు నిర్వహించి వారి మానసిక ఉత్సాహానికి తోడ్పడే విషయంలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ఇచ్చి అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు డి లక్ష్మీదేవి, ప్రొఫెసర్ కె ఆదినారాయణ, వై ప్రదీప్ కుమార్ ఇతర కళాశాల బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కళాశాల యాజమాన్యం కార్యదర్శి డాక్టర్ సి గంగిరెడ్డి, కోశాధికారి సి అభిషేక్ రెడ్డి, వైస్ చైర్మన్ సి ఎల్లారెడ్డి, చైర్మన్ డాక్టర్ సి రామచంద్ర రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి స్వర్ణలత పై స్పెషల్ క్యాంపు కార్యక్రమాన్ని అభినందిస్తూ భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో నిర్వహించనున్నట్లు తెలిపారు.

కొత్తగా ఎన్నికైన అధ్యక్షులకు అభినందనలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి ఫలితం ఉం టుందని వైసీపీ యువజన జిల్లా కార్యదర్శిబేడా బుడగ జంగం జిల్లా నాయకులు పస్తం అంజి 15సూత్రాల జిల్లా మెంబర్ సిహెచ్ సునీల్ కుమార్, ఆధ్వర్యంలో శనివారం నూతనముగా కడప నగర్ అధ్యక్షులు వెంకట సుబ్బారెడ్డి క్రిస్టి యన్ మైనారిటీ నగర్ అధ్యక్షులు విజయ్ కిషోర్ మరియు నగర మహిళ అధ్యక్షులు టీపి వేంకట సుబ్బమ్మకి డిప్యూటీ సీఎం ఇంటిదగ్గర ఆఫీసు నందు కేక్ కటింగ్ సన్మానం కార్యక్రమం ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. పార్టీ కొరకు కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు మేలు జరిగే విధంగా వైయస్ జగన్ అందరికీ సమన్వ యం చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో అంబు లెన్స్ నాగరాజు సాయిబాబా వినోద్ కుమార్ కే బాబు పసుపులేటి మనోజ్ కుమార్ పాస్టర్లు వినోద్ జాన్ బాబురావు రాముడు వెంకటేష్ డి మదర్ రమణయ్య ఆంజినేయులు రాయుడు సల్లప్ప శేఖర్ మంతయ్య పాల్గొన్నారు.

ఎరువుల బస్తాలపై రాజకీయ నేతల ఫోటోలు తొలగించాలి

- జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్

విశాలాంధ్ర-రాయచోటి: జిల్లాలో రైతులకు పంపిణీ చేస్తున్న ఎరువుల బస్తాలపై రాజకీయ పార్టీ నాయకుల ఫోటోలు ఉండకూడదని జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు విక్రయించే దుకాణాలలో ఎటువంటి రాజకీయ సంబంధితమైన ఫోటోలు, బ్యానర్లు తొలగించాలన్నారు. ఎరువులు బస్తాలపై ప్రధాన మంత్రి ఫోటో ఉన్న యెడల వెంటనే కప్పి వేయాలన్నారు. అన్నమయ్య జిల్లాలో ఇప్పటి వరకు ఎరువులు పైన ప్రధానమంత్రి ఫోటో గమనించి ఎన్నికల ప్రవర్తన నియమావళి కింద 474 మెట్రిక్ టన్నులు, 10 లక్షలు విలువ గల ఎరువుల అమ్మకాలను నిలిపి వేయడం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు. ఎరువులు బస్తాలపై ఉన్న ప్రధానమంత్రి ఫోటోని తెలుపు రంగు ద్వారా గాని లేదా కనిపించకుండా కవర్ చేసి సంబంధిత మండల వ్యవసాయ అధికారిని సంప్రదించినట్లయితే అటువంటి బస్తాలని నిలుపుదల నుంచి తొలగించి అమ్మకానికి అనుమతిస్తారు. ఎవరైనా డీలర్లు జిల్లా యందు ఎన్నికల నియమాలని అతిక్రమించి అటువంటి బస్తాలు అమ్మిన ఎడల వారిపై ఎన్నికల క్రమశిక్షణ నియమాలు ప్రకారం చర్యలు తీసుకుంటూ వారి యొక్క లైసెన్సులు కూడా రద్దు చేయడం జరుగుతుందని, జిల్లా వ్యవసాయ అధికారి హెచ్చరించారు. జిల్లాలోని ఎరువులు దుకాణాలన్నిటిని సంబంధిత మండల వ్యవసాయ అధికారి మరియు సహాయ వ్యవసాయ సంచాలకులు క్షుణ్ణంగా తనిఖీ చేసి ఎక్కడ ఎన్నికల నిబంధన నియమావళి ఉల్లగణ గురి కాకుండా చూడాలని కోరారు.

1000 మందికి అన్నదానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాష్ట్ర బీసీ నాయకులు, కృష్ణాలయ కమిటి చైర్మెన్, షూటింగ్ బాల్ జిల్లా అధ్యక్షులు చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో శనివారం సంధర్భంగా స్థానిక మైదుకూరు రోడ్డులోని అన్వర్ హాల్ వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో దాదాపు 1000మందికి స్వీట్ కేసరి, ఫ్రైరైస్, దాల్చా, పెరుగన్నం, పల్లీల చట్నీతో మంచి రుచికరమైన నాణ్యమైన భోజనాన్ని అందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్‌యాదవ్, సీతంపల్లె రమణ, నల్లం రవిశంకర్, యేసునాధరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి.ఫ్యాను గుర్తుకు ఓటేయ్యండి

శెట్టిపల్లె గ్రామంలో ఎన్నికల ప్రచారం ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఐదు సంవత్సరాలపాటు ప్రజలందరూ మెచ్చేలా జగన్ పరిపాలన చేశారని మరోసారి ఆదరించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలనిఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి కోరారు. శనివారం సంబేపల్లె మండలం శెట్టిపల్లె గ్రామంలో వైసిపి నాయకులు కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ఎమ్మెల్యేకి తనకు ఎంపీగా మిథున్ రెడ్డికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మరొకసారి మమ్మల్ని ఆశీర్వదించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఐదు సంవత్సరాలలో జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశారని మరోసారి ఓటు వేసి ఆశీర్వదిస్తే నీకు సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎటువంటి సిఫారసు లేఖలు లేకుండా దళితు లకు నేరుగా సంక్షేమ పథకాల అందుతున్నాయని శెట్టిపల్లి గ్రామంలోని దళితులు శ్రీకాంత్ రెడ్డి కి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి మాజీ జెడ్పిటిసి ఉపేంద్ర రెడ్డి సీనియర్ నాయకులు గొల్ల రమేష్ రెడ్డి

సర్పంచులు ఉదయ్ కుమార్ రెడ్డి వెంకటరమణ నాయక్ బ్రహ్మానంద రెడ్డి లక్ష్మీకర్ రెడ్డి మల్లికార్జునరెడ్డిమార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, డీసీసిబి డైరెక్టర్ సేర్ వెంకట్రామి రెడ్డి, మాజీ ఎంపిపి నాగిరెడ్డి, బిసి సెల్ నియోజక వర్గ కన్వీనర్ నాగరాజు యాదవ్, మండల వ్యవసాయ సలహా సంఘు అధ్యక్షుడు వాసుదేవ రెడ్డి,ఎంపిటిసిలు శ్రీధర్ రెడ్డి, వసంతు శ్రీనివాసులు రెడ్డి, శ్రీను నాయక్,మహేంద్ర నాయక్, రమ ణా రెడ్డి, డీసిఎంఎస్ మాజీ డైరెక్టర్ మాజీ ఎంపిటిసి శివయ్య, ఎం ఎస్ నాయుడు,లయన్ అశోక్ రెడ్డి,యోగాంజనేయ రెడ్డి, అంబు నర సింహా రెడ్డి, కిషోర్ రెడ్డి,విజయ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

తాటాకు చెప్పుళ్లకు బెదిరేది లేదు :మోదుగుల పెంచలయ్య

విశాలాంధ్ర-రాజంపేట : ఇటీవల ఒంటరి మహిళ షర్మిల టీడీపీ సీనియర్ నాయకులు, శ్రీ అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ మోదుగుల పెంచలయ్యపై ఒంటరిగా ఉన్న తనపట్ల అసభ్యంగా ప్రవర్తించాడని బనాయించిన కేసుపై మోదుగుల పెంచలయ్య స్పందించారు. శనివారం బోయినపల్లిలోని ఐటిఐ కళాశాలలో ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ గత కొంతకాలంగా పట్టణంలోని జాతీయ రహదారి వద్ద గల సర్వే నెంబర్ 255/2 లో గల భూ వివాదంలో భాగంగా షర్మిల అనే మహిళ ద్వారా తనను బెదిరింపులకు గురి చేసేందుకు కుట్ర పన్నారని తెలిపారు. తనకు భవన నిర్మాణం మేస్త్రిగా పరిచయమైన షర్మిల బేల్దారి, కూలీలు వచ్చారని, వారితో కూలీల విషయమై మాట్లాడేందుకు రావాలని ఇంటికి పిలిపించుకుని గుర్తుతెలియని వ్యక్తుల ద్వారా గదిలోకి తోసి గడియ పెట్టించి ఆమెపై బలత్కారం చేయబోయినట్లు అక్రమ కేసు బనాయించారని అన్నారు. తన 25 సంవత్సరాల రాజకీయ జీవితంలోని ఎదుగుదలను, విద్యావేత్తగా తనకున్న ప్రతిష్టను దిగజార్చేందుకు ప్రయత్నిస్తున్నారని, అటువంటి తాటాకు చప్పుళ్ళకు తాను భయపడనని, ఏదైనా చట్ట ప్రకారం కోర్టులోనే తేల్చుకుంటానని తెలియజేశారు.

అన్నమాచార్యలో ఈసీఈ విభాగంలో వర్క్ షాప్

విశాలాంధ్ర -రాజంపేట: అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల ఈసీఈ విభాగంలో రెండురోజులపాటు వర్క్ షాప్ శుక్రవారం ప్రారం భమైంది. ఫైథాన్ కోడింగ్ అండ్ స్కిల్ డెవలప్మంట్ అను పేరిట ప్రారంభమైన ఈ వర్క్ షాప్ కు ఐ శరత్, ట్రైనర్ మహీంద్ర ఫ్రైడ్ క్లాస్ రూమ్, నాందీ ఫౌండేషన్ వారు రీసోర్స్ పర్సన్ గా వ్యవ హరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కంప్యూటర్ లాంగ్వేజి ఫైథాన్ కోడింగ్ మరియు ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్ డీసీ) ద్వారా ఉద్యోగాలు ఎలా పొందవచ్చు, అలాగే హెచ్.ఆర్‌లో శిక్షణ ఎలా పొందాలో వివరించారు. మహిళా సాధికారిత విభాగం ద్వారా ఏపీఎస్.ఎస్. డీసీ వారి ఆధ్వర్యంలో మహిళా విద్యార్థులకు ఫైథాన్ కోడింగ్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ సిహెచ్ నాగరాజు, ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ ఎం పద్మలలిత, ఏపీఎస్.ఎస్.డీసీ కో-ఆర్డినేటర్ డాక్టర్ టి హరికృష్ణ, ఉమెన్ ఎంపవర్ మెంట్ కో-ఆర్డినేటర్ పి శ్యామలాదేవి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాదరక్షలు పంపిణి

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: ప్రాణ దాత సేవా సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని యాచకులకు, నిస్సహాయులకు, సాధువులకు, వృద్ధులకు వేసవి కాలం సంధర్భంగా గుత్తి వరుణ్ తేజ్, గుత్తి వైష్ణవిల పుట్టిన రోజు సంధర్భంగా వారి తల్లిదండ్రులు ఆనంద్‌కుమార్, లక్ష్మిదేవిలు ప్రాణ దాత సేవాసమితి కార్యదర్శి రాజు ఆధ్వర్యంలో పాదరక్షలు పంపిణి మరియు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరూ పేదలకు సేవ చేయాలని కార్యదర్శి రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాణదాత సేవాసమితి చైర్మెన్ సునీల్,నారాయణరెడ్డి,న్యాయవాది సుమంత్‌కుమార్ పాల్గొన్నారు.

గౌస్ భాష సేవలు ప్రశంసనీయం

రాజంపేట నూర్ భాషా సంఘం అధ్యక్షులు ఇమామ్

విశాలాంధ్ర -రాజంపేట: ముస్లిం మైనార్టీల సంక్షేమానికి మండల కో ఆప్షన్ మెంబర్ సయ్యద్ గౌస్ బాషా సేవలు ప్రశంసనీయమని రాజంపేట నూర్ భాషా సంఘం అధ్యక్షులు ఇమామ్, ఊటుకూరు-2 ఎంపీటీసీ నాగా చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని జిఎంసి కళ్యాణ మండపంలో సయ్యద్ గౌస్ బాషాను వివిధ మతాల సంఘాల అధ్యక్షులు శాలవాతో సత్కరించి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రముఖ సంఘ సేవకులు ,ముస్లిం మైనార్టీ నాయకులు , మండల కో ఆప్షన్ మెంబర్ సయ్యద్ గౌస్ బాషా కుల మతాలకు అతీతంగా అందరికీ సహాయం చెయ్యడం అభినందనీయమన్నారు. కోబా మసీద్ కమిటీ నాయకులు ఆరిఫ్, మహమ్మద్ అలీ, అహ్మద్ శాలవాతో ఘనంగా సన్మానించి ముస్లింలకు అన్నివేళలా అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తున్న గౌస్ బాషాను సన్మానించడం మాకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు.సన్మాన గ్రహీత గౌస్ బాషా మాట్లాడుతూ ముస్లింల సమస్యలను పరిష్కారానికి ఎప్పుడు ముందుంటానన్నారు. ఈ కార్యక్రమంలో కటార్పల్లి మసీద్ కమిటీ అధ్యక్షులు మహబూబ్ బాషా, ఉస్మాన్ నగర్ జుబేర్, నూరు భాష మస్తాన్, స్థానిక ముస్లిం మైనార్టీ నాయకులు సయ్యద్ అక్రమ్, ముజఫర్ అహ్మద్, ఇనాయతుల్లా, మోసిన్ ఖాన్, గౌస్ ఖాన్, రెస్పెక్ట్ మౌలానా, చాన్ భాష తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ ఆశయాలను సాధిస్తాం :ప్రశాంత్

విశాలాంధ్ర -రాజంపేట: రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ ఆర్ ఎస్ యు ఆధ్వర్యంలో శనివారం రాజంపేట మండలంలోని బోయినపల్లిలో భగత్ సింగ్ 93 వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రశాంత్ మాట్లాడుతూ భగత్ సింగ్ ఆశయ సాధనలో విద్యార్థులు యువకులు ముందుకు సాగాలన్నారు. దేశంలో జరుగుతున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను అరాచకాలను రూపుమాపేందుకు కృషి చేయాలన్నారు.విద్యార్థులుగా యువకులుగా మనం కూడా నాణ్యమైన చదువు కోసం. ఉపాధి కోసం. నిరుద్యోగి యువతీ యువకులు చేయి చేయి కలిపి రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీసి మన హక్కుల కోసం పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ యు నాయకులు కళ్యాణ్. వంశి. షాకీర్. సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాజా శరత్ బాబు పేరుతో అన్నదానం

విశాలాంధ్ర -రాజంపేట : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రాజంపేటకు ప్రముఖ సంఘ సేవ కులు రాజా శరత్ బాబు జ్ఞాపకార్థం పట్టణానికి చెందిన పలు సేవా సంస్థల ప్రతి నిధు లు శనివారం పాత బస్టాండ్‌లో పేదలకు ఉచిత అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ స్వచ్ఛంద సంస్థలలో ప్రముఖ పాత్ర వహించిన రాజా శరత్ బాబు నిరంతరం పేదలకు అన్నదానం చేసేవాడని, అటువంటి రాజా శరత్ బాబుకు అశ్రునివాళులు అర్పి స్తూ పేదలకు అన్నదానం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ, సద్గురు సాయి బాబా దేవాలయ కమిటి, హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్, అయ్యప్ప స్వామి ఆలయ కమిటి ప్రతినిధులు పాల్గొ న్నారు. సుమారు 800 మందికి

హనుమంత వాహనంపై వెంకటరమణ స్వామి

విశాలాంధ్ర-రామసముద్రం: మండలంలోని చెంబకురు గ్రామంలో వెలసిన గట్టు వెంకట రమణ స్వామి తిరుణాలలో భాగంగా శనివారం శ్రీదేవి భూదేవి సమేతుడైన వెంకట రమణ స్వామి హనుమంత వాహనంపై ఊరేగాడు ఆలయ అర్చకులు స్వామి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని తమ మొక్కులను తీర్చుకున్నారు

మిట్స్‌లో ఎనాల్స్ లెర్నింగ్ ఇండియన్ నేషనల్ ప్రోగ్రాం

విశాలాంధ్ర -మదనపల్లె: మదనపల్లె సమీపంలో గల మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మదనపల్లె కళాశాల విద్యార్థులకు మరియు అధ్యాపకులకు నేషనల్ ప్రోగ్రాం ఆన్ టెక్నాలజీ ఎన్హాన్స్ లెర్నింగ్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాసు వారు స్వయం అను పేరుతో నిర్వహించిన సర్టిఫికెట్ కోర్స్ ఆన్లైన్ పరీక్షను ఈ రోజు కళాశాలలో నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. సి. యువరాజ్ తెలిపారు.ఈ పరీక్ష లో 1696 మంది నమోదు చేసుకోగా 1629 మంది హాజరు అయినట్లు ఆయన అన్నారు. వివిధ సబ్జెక్ట్ లో ఆన్లైన్ పరీక్షల ను నెప్టల్ వారు సంవత్సరానికి రెండు సార్లు నిర్వహిస్తారని ఆయన అన్నారు. ఈ పరీక్ష ల లో ఉత్తీర్ణులు అయిన విద్యార్థులకు ఆన్లైన్ సర్టిఫికెట్స్ అందజేస్తారని, ప్రతి ఏటా తమ విద్యార్థులు మరియు అధ్యాపకులు ఈ పరీక్షలు రాస్తారని ఆయన అన్నారు.

మారని రంగులు
అడుగడుగునా ఎన్నికల ఉల్లంఘనలు

విశాలాంధ్ర- రామ సముద్రం: రంగులు మారలేదు ఎన్నికల నిబంధనలు పాటించలేదు ఇదీ రామసముద్రం మండలంలోని పంచాయతీ కేంద్రమైన కుదురు చీమలపల్లి గ్రామంలోని రైతు భరోసా కేంద్రం పరిస్థితి ఎన్నికల నియమావళిలో ఉల్లంఘనలను అధికారులు పట్టించుకోక పోవడంపై పలు విమర్శలకు దారితీస్తోంది ఎన్నికల కమిషన్ ఆదేశాలు ఈ పంచాయతీలో పని చేయవా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణము తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు

భవన కార్మికుడు ఆత్మ హత్య

విశాలాంధ్ర-మదనపల్లి: మదనపల్లి మండలం, నిమ్మనపల్లి రోడ్డు లోని జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న పొంతల చెరువులో దూకి భవన కార్మికుడు ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన విషాదకర సంఘటన శనివారం వెలుగు చూసింది. ఘటనపై మదనపల్లి తాలూకా సిఐ ఎన్ శేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. బసినికొండ పుంగనూరు రోడ్డు లోని అగ్గిపెట్టెల ఫ్యాక్టరీ సమీపంలో కాపురం ఉంటున్న నరసింహులు కొడుకు కొండయ్య (37) భవన కార్మికుడిగా కమ్మి కడుతూ భార్య అమరావతి తన ఇద్దరు పిల్లలతో జీవనం సాగిస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వారం రోజుల క్రితం ఇంటి నుండి మళ్ళీ వస్తానని చెప్పి వెళ్లిపోయిన కొండయ్య పంతల చెరువులో శవమై కనిపించడంతో గుర్తించిన స్థానికులు పోలీసులకు, కుటుంబీ కులకు సమాచారం అందించారు. వెంటనే చెరువు వద్దకు పోలీసులు చేరుకుని స్థానికుల సహాయంతో మృతదేహాన్ని వెలికి తీసి పంచనామా అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలోని మార్చురీకి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఆలయంలో చోరీ

విశాలాంధ్ర-రామసముద్రం: మండలంలోని మాలేనత్తం గ్రామపంచాయతీ సింగం వారి పల్లి వద్దవెలసిన శ్రీ గట్టు వెంకటరమణ స్వామి ఆలయంలో చోరీ జరిగినట్లు గ్రామస్తులు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు ఆలయంలో హుండీ ధ్వంసం చేసి అందులో ఉన్న నగదు చోరీ చేసినట్లు చెప్పారు. సుమారుగా రెండు లక్షల రూపాయలకు పైగా విలువ ఉంటుందని చెప్పారు.

సూపర్ సిక్స్ పథకాలతో ప్రజల్లో విశేష స్పందన:నల్లారి

విశాలాంధ్ర- పీలేరు:- టిడిపి జనసేన సంయుక్తంగా తొలి మేనిఫెస్టో ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలలో ప్రజలలో విశేష స్పందన లభిస్తుందని పీలేరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి వెల్లడించారు..శనివారం పీలేరు నియోజకవర్గంలోని కేవీ పల్లి మండలంలో టీడీపీ మండల అధ్యక్షురాలు గీతమ్మ,ఎవర్ గ్రీన్ స్టార్,రాజంపేట నియోజకవర్గ పార్లమెంటరీ కార్యవర్గ కార్యదర్శి కుప్పం రవిచంద్రా రెడ్డి ఆధ్వర్యంలో పీలేరు నియోజకవర్గం కె వి పల్లి మండలం కేవీ పల్లి గ్రామం దిగువ వగళ్ళ బిడికి, ముంతవాండ్ల పల్లి,హరిజనవాడ, మల్లువారిపల్లి, వడ్డిపల్లి, పోతిరెడ్డిగారిపల్లి, కేవీ పల్లి, బందవడ్డిపల్లి, నక్కాలదిన్నివడ్డిపల్లి, కలకటోళ్ళ పల్లి లలో భవిష్యత్తు గ్యారంటీ శంఖారావం బాబు సూపర్ 6 కార్యక్రమంలో భాగంగా %ఖు% పల్లి మండలం తెలుగుదేశం పార్టీ నాయకుల, కార్యకర్తలతో కలిసి పాల్గొని సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలోని ప్రజలు నల్లారి కిషోర్ తో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ పార్టీ అని చంద్రబాబు నాయుడు చెప్పింది చేస్తాడని అలాగే ప్రవేశపెట్టిన తొలి మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలతో టిడిపి గెలుపు తథ్యమని కిషోర్ కుమార్ రెడ్డికి ఆయా గ్రామస్తులు వెల్లడించారు.దీంతో నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తమ సంతోషాన్ని వ్యక్తపరుస్తూ ఆయన మాట్లాడుతూ ఒకే ఒక్క అవకాశం పీలేరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలని సంక్షేమంతో పాటు అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తానని ఆయన పర్యటనలో ప్రతి గ్రామంలో ఇంటింటికి ప్రచారం చేస్తూ తెలిపారు. తమకు ఒక్క అవకాశం ఇచ్చి ఆదరించి పీలేరు నియోజకవర్గంలో టిడిపి జెండాను ఎగర వెయ్యాలని ఏ సమస్య వచ్చినా నేరుగా తనతో కలిసి ఆసమస్యను పరిష్కరించుకోవచ్చునని నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి భరోసా ఇచ్చారు.మే నెల 13 న జరిగే ఎన్నికలలో తమకు ఆదరించి గెలిపించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కె.వి పల్లె మండల టిడిపి శ్రేణులు నాయకులు నేతలు కార్యకర్తలు, నల్లారి కిషోర్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

టిడిపి వెంటే ముస్లింలు

విశాలాంధ్ర-పీలేరు:- టిడిపి వెంటే ముస్లింలు ఉన్నారని పీలేరు టిడిపి మండల ఉపాధ్యక్షులు మోదిన్ భాష (బుజ్జు)పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో పీలేరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సతీమణి నల్లారి తనుజా రెడ్డి శనివారం కట్టు కాలువ, కాలనీలో ప్రచారాన్ని నిర్వహించారు ముస్లింలకు పెద్దపీట సముచిత స్థానం ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని ముస్లింలు టిడిపి వెంటే ఉన్నారని రాష్ట్రంలో జరగనున్న ఎన్నికలలో రాష్ట్రంలో టిడిపి అధికారం చేపట్టడం ఖాయమని అలాగే పీలేరు నియోజకవర్గంలో నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని ఆయన ఆశ భావాన్ని వ్యక్తపరిచారు.

క్షయ వ్యాధి నివారణపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-మదనపల్లి :ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భముగా పట్టణంలోని వివిధ మదనపల్లె డివిజన్ ల లో పట్టణ ఆరోగ్య కేంద్రాల లో మరియు వివిధ మండలాల లో కల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ల లో డాక్టర్ లు మరియు ఆరోగ్య సిబ్బంది ఈ రోజు క్షయ వ్యాధి మీద అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. క్షయ నివారణ దినోత్సవం సందర్భముగా 2023 వ సంవత్సరం గణాంకాల ఆధారంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సిఎచ్ఓలకు, ఆరోగ్య కార్యకర్తలకు, ఆశా కార్యకర్తలకు సర్టిఫికెట్స్ అందించారు.

ఘనంగా భగత్ సింగ్,రాజ్ గురు,సుఖదేవ్ వర్ధంతి

విశాలాంధ్ర-మదనపల్లి : స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ వర్ధంతిని అఖిల భారత విద్యార్థి సమాఖ్య మదనపల్లి నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో పట్టణం లోని ఓ డిగ్రీ ప్రైవేట్ కళాశాలలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు వినయ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముందుగా భగత్ సింగ్ రాజు గురు సుఖదేవుల కు సంతాపం తెలియజేశారు. అలాగే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మాధవ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు జస్వంత్ ,సర్దార్ కిషోర్, కుమార్, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గంజాయికి నిలయంగా ఆంధ్రప్రదేశ్

-మండిపడ్డ ఆర్ జె వెంకటేష్

విశాలాంధ్ర-మదనపల్లి : టిడిపి న్యూస్ మదనపల్లి : ఆంధ్రప్రదేశ్ను స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దడానికి నాడు నారా చంద్రబాబు నాయుడు కంకణం కట్టుకొని పనిచేస్తే నేడు జగన్మోహన్ రెడ్డి అందుకు భిన్నంగా పనిచేస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాజంపేట అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్ అన్నారు. శనివారం మదనపల్లి లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసి మాట్లాడారు. రాష్ట్రంలో గంజాయి వ్యాపారవేత్తగా విజయసాయి రెడ్డి ఎదిగారని కొంతమందిని బినామీలుగా పెట్టుకుని రాష్ట్రంలో విచ్చలవిడిగా గంజాయిని అమ్మి రాష్ట్రంలో ఉన్నటువంటి యువతని నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో టిడిపి ని అత్యధిక మెజారిటీతో గెలిపించి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని కాపాడుతారని ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటరీ మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి అన్వర్ భాష, నవీన్,వంటికుండ రెడ్డప్ప, రామచంద్ర మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

వైకాపాను మరోసారి ఆదరించండి-పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-పీలేరు :- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని మరోసారి ఆదరించాలని పీలేరు, కెపిపల్లి మండలాల ఇంచార్జ్ పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జీవీ శ్రీనాథ్ రెడ్డిలు కోరారు. శనివారం వారు పీలేరు మండలంలోని వేపులపై పంచాయతీలో ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ప్రతి ఇంటికి వెళ్లి జగన్ ప్రభుత్వంలో చేపట్టిన సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. నవరత్నాలను నేరుగా ప్రతి ఇంటికి అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. మూడవసారి ఎంపీ అభ్యర్థిగా వెంకట మిథున్ రెడ్డిని ఎమ్మెల్యేగా చింతల రామచంద్ర రెడ్డికి వైకాపా అవకాశం కల్పించిందని మే 13 నిర్వహించే ఎన్నికల్లో వారికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆదిత్య కళాశాలలో జాతీయస్థాయి టెక్నికల్ సింపోజియం

విశాలాంధ్ర-మదనపల్లి : పుంగనూరు రోడ్డు నందు ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజుల పాటు జరిగిన " జాతీయస్థాయి టెక్నికల్ సింపోజియం"చివరి రోజైన కూడా ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో శనివారం రోజు "ఫుడ్ స్టాల్స్" నిర్వహించారు ఈ ఫుడ్ స్టాల్స్ లో విద్యార్థులు వివిధ రకాల తినుబండారాలను అందుబాటులో ఉంచారు. అలాగే మెకానికల్, మరియు సివిల్ ఇంజనీరింగ్, ఆర్టిఫిషియల్ ఇంజనీరింగ్ , కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో "పేపర్ ప్రజెంటేషన్" నిర్వహించారు. కళాశాల డైరెక్టర్. డాక్టర్. ఎస్. రామలింగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మరెన్నో విజయవంతమైన ప్రాజెక్టులను తయారుచేసి టెక్నాలజీని ఉపయోగించుకొని భవిష్యత్తులో మరింత ముందుకు దూసుకెళ్లాలని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు విద్యార్థులను, అధ్యాపకులను, సిబ్బందిని అభినందించారు. ప్రిన్సిపల్ డాక్టర్ కె. సతీష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులను అభినందిస్తూ మరెన్నో విజయవంతమైన కార్యక్రమాలను చేపట్టాలని సమాజానికి ఉపయోగపడే మరి ఎన్నో క్రొత్త క్రొత్త ప్రాజెక్టులను తయారు చేయాలని వివరించారు. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు కళాశాల డైరెక్టర్. డాక్టర్. ఎస్. రామలింగారెడ్డి బహుమతులు అందజేశారు.

కేంద్ర బలగాలతో పోలీస్ కవాతు

విశాలాంధ్ర-పీలేరు: -పీలేరు మండలంలోని సమస్యాత్మ ప్రాంతం తలపల గ్రామంలో పీలేరు అర్బన్ సీఐ మోహన్ రెడ్డి, ఎస్ఐ నరసింహుడు ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా పీలేరు అర్బన్ సీఐ మోహన్ రెడ్డి మాట్లాడుతూ సమస్యా త్మకమైనటువంటి ప్రాంతం తలపలఅని గతంలో అనేక అవాంఛని యసంఘటనలు జరిగిన ప్రాంతంగా గుర్తించామని ఇక్కడ ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఓటును కల్పించేందుకు తాము అవకాశాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలవేళ ఏదైనా సంఘటనలు జరిగితే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అర్బన్ సీఐ మోహన్ రెడ్డి వెల్లడించారు.

రాయలసీమలో నీటి ఎద్దడిని నివారించండి

సీఎంకు డాక్టర్ కుంచం వినతి

విశాలాంధ్ర-పులివెందుల: రాయల సీమ ప్రాంతంలో నీటి ఎద్దడిని వారించాలని కోరుతూ ముఖ్యమంత్రి జగన్‌కు రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ కుంచం వెంకటసుబ్బారెడ్డి విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందు వేసవి అరుదెంచక ముందే రాయలసీమ ప్రాంతాలైన కడప, చిత్తూరు అనంతపురం, కర్నూల్ జిల్లాలలో నీటి ఎద్దడి కనిపిస్తోందన్నారు. కొన్ని ప్రాంతాలలో మైళ్ల దూరం కాలినడక నడిచి నీటిని తెచ్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇలాంటి దుర్భర పరిస్థితుల నుంచి గట్టెక్కాలంటే రాయలసీమ ప్రాంతానికి కేటాయించిన నీటిని విడుదల చేయాలన్నారు. కర్నూలు- కడప కాల్వ ద్వారా 39.9 టీఎంసీలు, అలాగే తుంగభద్ర ఆయిల్ లెవెల్ కెనాల్ ద్వారా 32.5 టీఎంసీలు, తుంగభద్రలో లెవెల్ కాలవ ద్వారా 29.5 టీఎంసీలు, భైరవాణి తిప్ప ప్రాజెక్టు ద్వారా 2.0 టీఎంసీలు, గాజుల పల్లె ప్రాజెక్టు ద్వారా18.9 టీఎంసీలు, మైనర్ ఇరిగేషన్ ద్వారా18.9 టీఎంసీలు రాయల సీమ ప్రాంతానికి కేటాయించారన్నారు, తెలిపిన విధంగా కేటాయించిన నీటిని అందిస్తే రాయలసీమ ప్రాంత వాసులకు కాస్త ఊరట లభిస్తుందన్నారు. ఆ దిశగా ముఖ్యమంత్రి కృషి చేయాలని విన్నవిస్తున్నట్లు వెంకట సుబ్బారెడ్డి వెల్లడించారు.

క్షయవ్యాధి నివారణ దినోత్సవంపై ర్యాలీ

విశాలాంధ్ర- యర్ర గుంట్ల : మండల పరిధిలోని చిలమకూరు ప్రాథమిక ఆరో గ్య కేంద్ర యంత్రాం గం సారధ్యంలో శని వారం గ్రామంలో క్షయవ్యాధి నివారణ దినోత్సవంపై అవగాహన సమావేశం, ర్యాలీ జరిగింది. సమావేశంలో హెల్త్ ఎడ్యుకేటర్ నాగమునిరెడ్డి మాట్లాడుతూ బ్యాక్టీరియా వల్ల క్షయవ్యాధి సోకుతుందని వ్యాధిగ్రస్తులు తుమ్మినా, దగ్గిన సమయంలో గాలి తుంపర్ల ద్వారా వ్యాపిస్తుందని వివరించారు. రెండు వారాలకు మించి దగ్గు, బరువు తగ్గు ట, జ్వరం లక్షణాలు ఉంటే వెంటనే పరీక్ష చేయించుకొని నిర్ధారించుకోవాలని తెలిపారు. క్షయవ్యాధి గ్రస్తుల పోషకా హారం కోసం రూ.500లు వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ సుభద్రమ్మ, ఏఎన్ ఎంలు, ఆశాకార్యకర్తలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

భగత్‌సింగ్ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి : ఎస్టీయూ

విశాలాంధ్ర-వేంపల్లి: బ్రిటిష్ పరాయి పాలన నుంచి భారతదేశంలో స్వేచ్ఛ,స్వాతంత్ర్యం కోసం చిరు ప్రాయంలో 23 ఏళ్ల వయసులోనే తన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన భగత్ సింగ్ స్ఫూర్తిని నేటి విద్యార్థి,యువజనులకు ఆదర్శంగా తీసుకోవాలని ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర్ రెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బ్రహ్మం కొత్తకాల్వ , శ్రీనివాస స్కూల్ కరస్పాండెంట్ కేశవులు , ఎస్టీయు వేంపల్లి మండలం ప్రెసిడెంట్ నరసింహ, సిపిఐ ఏరియా కార్యదర్శి బ్రెంకట్రాం కొనియాడారు. స్థానిక శ్రీనివాస హైస్కూల్‌లో శనివారం భగత్‌సింగ్ 93వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. అనంతరం సంగమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.బిటిష్ సామ్రాజ్యవాదుల దోపిడీ పీడనల నుంచి విముక్తి కోసం జరిగిన పోరాటంలో భగత్ సింగ్ ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదంతో స్వేచ్ఛాకాంక్షని రగిల్చి, స్వరాజ్యసాధన పోరాటంలో చిరు ప్రాయంలోనే తన ప్రాణాలను దేశ స్వాతంత్ర్యం కోసం అర్పించారని ఉరితాళ్ళను పూలమాలగా స్వీకరించారన్నారు,యువతకి స్ఫూర్తి-నిత్య చైతన్య దీప్తి విప్లవ జ్యోతి అన్నారు. భగత్ సింగ్ ఈ పేరు వింటే చాలు, యావత్ భారతీయుల రక్తం గర్వంతో ఉప్పొంగుతుందన్నారు. భగత్‌సింగ్ ఆశయాలు, ఆలోచనలు, ఆవే శం ఎంతోమంది యువతలో స్ఫూర్తి నింపిందన్నారు. గొప్ప విప్లవకారుడిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా, చరిత్రలో నిలిచిపోయిన వీరుడు భగత్ సింగ్ అని ప్రశంసించారు. భగత్ సింగ్ పేరు వింటేనే ప్రతి భారతీయుడి రోమాలు నిక్కబొడుచుకుంటాయి అని చిన్నప్పటి నుంచి విప్లవ భావాలకు ఆకర్షితుడై భగత్ సింగ్ ను ఆయన పోరాట స్ఫూర్తిని నేటి విద్యార్థి,యువత ఆదర్శంగా తీసుకోవాలని వారి ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీలత, గిరిజ , లక్ష్మీకాంతమ్మ, భవాని, లక్ష్మి, అంజి, బాబు పాల్గొన్నారు.

మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధికి కృషి

దేవాదాయ శాఖ అధికారి సి.విశ్వనాథ్

విశాలాంధ్ర-గాలివీడు:మండలకేంద్రం పెద్దూరు బ్రాహ్మణవీధి శిథిలా వస్థలో ఉన్న శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం అభివృద్ధికి చర్యలు చేపడ తామని దేవాదాయ శాఖ అధికారి సి.విశ్వనాథ్ పేర్కొన్నారు. శనివారం గాలివీడులో పర్యటించిన ఆయన కమిటీ సభ్యులతో కలసి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం, శ్రీమల్లికార్జున స్వామి ఆలయం, కోనేరు, గంగమ్మ ఆలయాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మల్లి కార్జున స్వామి ఆలయ పునఃనిర్మాణం నిమిత్తం ప్లాన్ ఎస్టిమేషన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(డిఈఈ) దేవాదాయ ధర్మాదాయ శాఖ వారికి నివేదికలు పంపనున్నట్లు తెలిపారు. అనంతరం గేటు నాలుగు రోడ్ల కూడలివద్ద గల శ్రీకోదండ రామాలయంలో జరుగుతున్న ప్రహరీ గోడ నిర్మాణం,రాజగోపురం నిర్మాణం పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బ్రహ్మానంద రెడ్డి, అర్చకులు నాగఫణి కిషోర్ శర్మ, వీరారెడ్డి,రెడ్డి రిషికేశ్, మణికుమార్, హరికృష్ణ, రమేష్ పాల్గొన్నారు.

విద్యా హక్కు చట్టంతో ప్రైవేట్ పాఠశాలలలో 25% సీట్లు ఉచితం

విశాలాంధ్ర-జమ్మలమడుగు : ఆంధ్రప్రదేశ్ విద్యా హక్కు చట్టం -2009 ప్రకారం పేద మరియు వెనుకబడిన వర్గాలకు చెందిన పిల్లలకు వారు కోరుకున్న దగ్గర లోని ప్రైవేట్ పాఠశాలలలో ఉచితముగా సీటు కేటాయించ వలసి ఉంటుంతని పవి ఎన్‌జీఓ ఫౌండర్ ప్రవీణ్ కుమార్ తెలియ జేశారు. విద్యా హక్కు చట్టం లోని సెక్షన్ 12.1.సి ప్రకారం రాష్ట్ర విద్యాశాఖ పోర్టల్ లో ఆధార్ కార్డు ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి, ప్రభుత్వం కౌన్సిలింగ్ పద్ధతి ద్వారా ఈ సీట్లను కేటాయిస్తుంది అని ఆయన తెలియజేశారు. ఒకటవ తరగతిలో అడ్మిషన్ పొందే 5 - 6 సంవత్సరాల పిల్లలకు ఈ అవకాశం అందుబాటులో ఉంది ఆయన తెలియజేశారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అనుకునే వారు ఎవరైనా 040-45208001 అనే నెంబర్ కు మిస్సిడ్ కాల్ ఇవ్వడం ద్వారా అవసరమైన సహాయాన్ని పొందవచ్చు అని అలాగే సీఎస్ఈడాట్ ఏపీ డాట్ జీవోవీ డాట్ ఇన్ అనే వెబ్ సైట్ ద్వారా నేరుగా దరకాస్తు చేసుకోవచ్చును అని తెలియ జేశారు. 2024 -25 విద్యా సంవత్సరానికి గాను రాష్ట్ర వ్యాప్తంగా 90 వేల సీట్లు అందుబాటులో ఉన్నాయి అని కావున అర్హత కలిగిన వారు అందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాల సూపరిండెంట్‌గా మల్లీశ్వరి

విశాలాంధ్ర-పులివెందుల: ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాల సూపరిండెంట్‌గా మల్లీశ్వరి శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో మల్లీశ్వరి తిరుపతి రూయా ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న సమయంలో పదోన్నతి లభించింది. ఆ మేరకు సూపరిండెంటుగా సర్వజన వైద్యశాలలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా విచ్చేసిన మల్లీశ్వరికి వైద్యసిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం మల్లీశ్వరి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దైనందిన జీవితంలో ఆరోగ్యానికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి వ్యాధులు దరిచేరవన్నారు. అలాగే మంచి పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. విపరీతమైన ఎండలకు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం విపరీతమైన ఎండలతో పాటు ఉష్ణోగ్రతలు కూడా రోజురోజుకు పెరుగుతున్నాయన్నారు. ఈ ఎండలకు సుదూర ప్రాంతాలకు వెళ్లకపోవడం శ్రేయస్కరమన్నారు. అత్యవసరమై వెళ్లాల్సి వస్తే తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. విపరీతమైన ఎండలకు రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు, కర్షకులు, ఉపాధి కూలీలు అన్ని విధాల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు అన్ని విధాలా మెరుగైన వైద్యసేవలందించేందుకు తన వంతు కృషి చేస్తానని మల్లీశ్వరి వెల్లడించారు.

విధ్వంసకుడిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని బోలే వార్డు పరిధిలో విధ్వంసం సష్టించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత ప్రజలు కోరారు. స్థానిక సెంట్రల్ బోలే వార్డుని ప్రభుత్వం 5 కోట్లు ఖర్చు చేసి సుందరీకరణ చేశారు. కాగా శుక్రవారం రాత్రి ఒక అగంతకుడు సెంట్రల్ బోలే వార్డులో ప్రవేశించి విచక్షణ రహితంగా అక్కడ ఏర్పాటు చేసినటువంటి 9 బొల్లార్డ్ లైట్స్‌ని పగల కొట్టి ,అక్కడే ఏర్పాటు చేసినటువంటి పూల మొక్కలను పెకిలించటం వంటి దుశ్చర్యలకు పాల్పడ్డారు. ఈ విషయము తెలిసిన వెంటనే ఆ ప్రాంత ప్రజలు పోలీసులకు సమాచారం అందించారు. ఆ తరువాత కమిషనర్ రమణారెడ్డి, సీఐ శంకర్‌రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ మురళీధర్‌లు శనివారం సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఆ అగంతకుడిని గుర్తించి తగు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అంతే కాకుండా రాత్రి వేళల్లో కూడా బ్లూ కోర్టు పోలీస్ వారితో ప్రత్యేక నిఘా ఉంచాలని మున్సిపల్ కమీషనర్,సీఐలను వారు అంతే కాకుండా ఆ రోడ్ నందు సీసీ కెమెరాలు అమర్చడానికి తగు చర్యలు చేపట్టవలసినదిగా మున్సిపల్ ఇంజనీర్‌కు ఆదేశాలు జారీచేశారు. అలాగే ప్రతి షాపు యజమానులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని వారు సూచించారు. అంతేకాకుండా ఫుట్ పాత్ లను ఆక్రమించినా, వాహణదారులు ఫుట్ పాత్‌ల పైన వాహనాలను నిలిపిన కఠిన చర్యలు తీసుకొన బడునని వారు హెచ్చరించారు. ముందు ఎవ్వరైనా ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడితే వెంటనే మున్సిపల్ అధికారులకు కానీ, పోలీస్ అధికారులకు కానీ తెలియ చేయాలని పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.సెంట్రల్ బోలే వార్డు నందు జరిగిన సంఘటనకు సంబంధించిన మొత్తం నష్టాన్ని వారినుండే రాబట్టే విధంగా చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

టీడీపీ వర్క్ షాప్‌లో రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడి జోష్



విశాలాంధ్ర -రాజంపేట: రెండురోజుల పాటు విజయవాడలో జరుగుతున్న టీడీపీ వర్క్ షాప్ కు అన్నమయ్య జిల్లా రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు, రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ బత్యాల చంగల్ రాయుడు, రైల్వే కోడూరు ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి, రాయచోటి అసెంబ్లీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, తంబళ్లపల్లి అసెంబ్లీ అభ్యర్థి జయ చంద్రారెడ్డి, రాయచోటి నుండి సుగావాసి బాలసుబ్రమణ్యం తో పాటు అన్నమయ్య నుండి టిడిపి ముఖ్య నాయకులు హాజరయ్యారు. శని,ఆదివారాల్లో విజయవాడలోని ఏ1 కన్వెన్షన్ సెంటర్లో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అభ్యర్థులకు దిశ-దశ చేస్తున్నట్లు తెలిపారు. 50రోజులపాటు నిర్వహించాల్సిన ఎన్నికల ప్రణాళిక, ఎన్నికల కమిషన్ జారీచేసిన ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై అవగాహన, ప్రజా గళం, పోల్ మేనేజ్మెంట్, ఎన్నికల ఖర్చు, అభ్యర్థులకు పలు అంశాలపై అవగాహన, ప్రచారం, నామినేషన్లు, ఉమ్మడిపార్టీల నేతలతో సమన్వయం తదితర అంశాలపై టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు వివరించినట్లు తెలిసింది. మూడుపార్టీల నాయకులు కలిసి మెలిసి ఉంటూ పార్టీ గెలుపుకు పనిచేసే విధానాన్ని వివరించారు.మొదటి రోజు శనివారం జరిగిన వర్క్ షాప్ ద్వారా అన్ని అంశాలపై టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, టీడీపి నేతలు పూర్తి అవగాహన కల్పించినట్లు విశ్వసనీయవర్గ సమాచారం.

జేబు దొంగలు అరెస్ట్

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : ఈ నెల 21వ తేదీన పోరుమామిళ్ల టౌన్ బెస్తవీధిలో ముగ్గురు వ్యక్తుల వద్ద జేబు దొంగతనము చేసిన నెల్లూరు జిల్లా బోగోల్ మండలము, కప్పరాల తిప్ప గ్రామము తిప్ప కాలనీకి చెందిన బప్పి రాము, పసుపులేటి శేఖర్‌లను శనివారం ఎస్ఐ మల్లికార్జునరెడ్డి తన సిబ్బందితో పోరుమామిళ్ల బస్టాండు వద్ద అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.30వేలు నగదును స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఇందిరమ్మ అభయం నిరుపేదలపాలిట వరం

పిసిసి కార్యవర్గ సభ్యులు అత్తింజేరి శ్రీనాథ్

విశాలాంధ్ర - రాజంపేట: రాష్ట్రంలోని పేద ఆడబిడ్డలకు ప్రతి నెల రూ.5వేలు ఇచ్చే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన ఇందిరమ్మ అభయం పథకం నిరుపేదలకు వరం లాంటిది అని పీసీసీ కార్యవర్గ సభ్యులు అత్తింజేరి శ్రీనాథ్ అన్నారు.శనివారం రాజంపేట మండల పరిధిలో గుండ్లూరు పంచాయతీ కొనరసపల్లి ఎస్.సి కాలనీలో ఇంటి ఇంటికి కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా గడప గడపకు వెళ్లి అర్హులైన ప్రతి మహిళ వివరాలను ఇందిరమ్మ అభయం యాప్ లో అందులో పొందుపర్చడం అర్హులైన ప్రతి మహిళ వివరాలు సేకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా ప్రతి పేద కుటుంబానికి నెలకు 5వేలు ఆర్థిక సాయం ఏడాదికి 60,000వేల రూపాయలు,5స'రాలకు 3లక్షలు ఆర్థిక సాయం అందించడం జరుగుతుంది అన్నారు.వైస్సార్సీపీ, టీడీపీ కూటమి, పథకాల కన్నా ఇందిమ్మ ఆభయ హస్తం పథకం పేద ప్రజలకు చేయూత నిస్తుంది అని తెలిపారు.ఈ పథకం అమలు కావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటే హస్తం గుర్తుకు వచ్చే ఎన్నికల్లో ఓటువేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి రాజబోయిన శ్రీకాంత్, డీసీసీ కార్యదర్శి పాందురంగయ్య, రాజంపేట మండల కాంగ్రెస్ నాయకులు వంశీ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ స్ఫూర్తితో కుల మతాల రాజకీయాలను ఓడిద్దాం

మతతత్వం మానవాళికి ప్రమాదకరం:సీపీఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : దేశంలో పెట్రేగిపోతున్న కుల,మత రాజకీయాలను భగత్ సింగ్ స్ఫూర్తితో ఓడించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పిలుపునిచ్చారు. శనివారం ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర సమర యోధులు సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల 93వ వర్ధంతి సందర్భంగా జిల్లా పరిషత్ నుండి 7 రోడ్ల కూడలి వరకు కాగడాల ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు సర్దార్ భగత్ సింగ్ పంజాబ్ రాష్ట్రంలోని లవర్‌లో 1907 సెప్టెంబర్ 28న కిషన్ సింగ్, విద్యావతిలకు జన్మించాడు. భగత్ సింగ్ తండ్రి కిషన్ సింగ్ విప్లవ భావాలు కలవాడు దీంతో భగత్ సింగ్ కూడా సామాజిక స్పృహ, విప్లవ భావాలు కలగాయి. బ్రిటిష్ వలస పాలకులు సామ్రాజ్యాన్ని విస్తరించాలని దేశంలో ఉన్న సంపదనను, వనరులన్నింటిని దోచుకుంటున్నారన్నారు. భారతదేశానికి బ్రిటిష్ వారి నుండి స్వాతంత్రం వస్తే సరిపోదని ప్రతి ఒక్కరికి విద్యా, వైద్యం, ఉపాధి అవకాశాలు కలిగి ఉండాలని సమాజంలో ఏళ్ల తరబడి పేరుకుపోయిన కుల వ్యవస్థను, మత వ్యవస్థను, మూఢనమ్మకాలను లేకుండా పోవాలని ఆశించి కృషి చేశాడన్నారు .హిం దుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లిక్ అసోసియేషన్ లో క్రియా శీలకంగా ఉంటూ సోషలిస్టు భావాలను ప్రజలకు పంచిపెట్టాడన్నారు. సంపూర్ణ స్వాతంత్రం కోసం ఒక మనిషిని మరో మనిషి పీడించని సమాజం కోసం అనేక విప్లవ పోరాటాలు చేశాడని బ్రిటిష్ ప్రభుత్వం భగత్ సింగ్,రాజ్, గురు సుఖదేవ్ లను కర్కశంగా ఉరి తీసింది అన్నారు. భగత్ సింగ్ , రాజ్ గురు, సుఖ్ దేవ్ లు మరణించి 93 ఏళ్లు అవుతున్న వారు చేసిన పోరాటం త్యాగాన్ని నేటికి స్మరించుకుంటూనే ఉన్నామన్నారు. దేశ ప్రజల మధ్య విభజన తీసుకువచ్చి విద్వేషాలు రెచ్చగొట్టి కులాలు, మతాలు ప్రాంతాలు మధ్య గొడవలు సృష్టించి వారి రాజకీయ ప్రయోజనాలు, వ్యాపార ప్రయోజనాలు నెరవేర్చుకుంటున్నారు. సంపదను, ఆస్తులను కాపాడాల్సిన ప్రభుత్వాలే ప్రభుత్వ రంగ సంస్థలు, ఆస్తులు అన్ని ప్రైవేటు వ్యక్తులకు ధారా దత్తం చేస్తున్నాయి.కుల,మత,ప్రాంత, వర్గ రాజకీయాలు చేస్తున్న రాజకీయ పార్టీలను దేశం నుండి తరిమికొట్టాలి.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి. వలరాజు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వి. గంగా సురేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్, సిపిఐ నాయకులు వెంకటరమణ, బ్రహ్మం, కడప నగర అధ్యక్ష కార్యదర్శులు కే శివశంకర్, అరుణ్, అకిరానంద్, శివతేజ, లీలాకృష్ణ, సాయి, అఖిల్,ఓబులేష్, మల్లికార్జున, రాజేష్ చేతన్ ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకత్వం తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా చంద్రబాబు దిశానిర్దేశం :టీడీపీ వర్క్‌షాపులో భూపేష్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జరుగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆ పార్టీ పార్లమెంటు, అసెంబ్లీ అభ్యర్థులతో పాటు ఆయా నియోజకవర్గాల బాధ్యులకు వర్క్‌షాపు పేరిట విజయవాడలో శనివారం కార్యక్రమం నిర్వహించింది. ఈ వర్క్‌షాపులో ఎన్నికల ప్రచారం, పోలింగ్ రోజున అనుసరించాల్సిన వ్యూహాలపై అధినేత వీరికి దిశానిర్దేశం చేశారు. కడప పార్లమెంటు స్థానంలో సైతం ఈ మారు పసుపుజెండాను ఎగురవేస్తున్నామని పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆత్మవిశ్వాసం వ్యక్తం చేయడం గమనార్హం. జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ పార్టీ బాధ్యులు, ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి వర్క్‌షాపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూపేష్ పార్టీ పెద్దలతో చర్చించారు. నియోజకవర్గంలో కొనసాగుతున్న ప్రచార తీరుపై చంద్రబాబు భూపేష్‌ను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఈ 50 రోజులు విశ్రాంతి లేకుండా ప్రచారంలోనే ఉండాలని సూచించారు. ప్రతి వార్డు, గ్రామాన్ని చుట్టి వచ్చేలా ప్లాన్ రూపొందించుకోవాలని సూచించారు. ఈ వర్క్‌షాపులో జిల్లాలోని నేతలు కూడా పాల్గొన్నారు.

వైసీపీ అరాచకాలను తిప్పి కొట్టాలి

బండి జయ్ శేఖర్, బోనం శిలాస్‌ల మండిపాటు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : గన్నవరంలో వైసిపి నాయకులు మాధవిపై చేసిన అరాచకానికి రాష్ట్రంలో ఉండే మహిళలందరూ ఖండించాలని తెలుగుదేశం పార్టీ కడప ఐదవ డివిజన్ టిడిపి నాయకులు బండి జయ్ శేఖర్, బోనం శిలాస్‌లు మండిపడ్డారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మాధవరెడ్డి చేసిన తప్పేంటి ఎలక్షన్ కమిషనర్ ఆదేశాల మేరకు ఇక్కడే గాని పోస్టు పెట్టకూడదని ఆర్డర్ ఇచ్చారు. మరి ఒక మహిళ అని చూడకుండా వైసిపి నాయకులు రౌడీయిజంగా ప్రవర్తించడం మీకు తప్పనిపించడం లేదా ఇది అంబేద్కర్ రాజ్యాంగమా వైసీపీ రాజ్యాంగం మా తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా మేము ఖండిస్తున్నామన్నారు. ఈ రాష్ట్రంలోనే మహిళలందరూ కమిషనర్‌కు రెఫాండం చేయా లని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్ర మంలో మెంటా రఘురామ్, బోనం అబ్రహం, బండి సంపత్ అప్పనేని ప్రతాప్, బందారు చంద్ర శేఖర్ తదితరులుపాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికల నిర్వహణే లక్ష్యం - అర్బన్ సిఐ

15

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ప్రశాంత స్వేచ్ఛాయుత నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణే పోలీసుల, కేంద్ర సాయుధ బలగాల లక్ష్యం అని అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ టి.బాబు పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ బి కృష్ణారావు ఆదేశాల మేరకు, రాజంపేట డిఎస్పి వివిఎన్ కె చైతన్య అధ్వర్యంలో శనివారం ఉదయం ఆనంతరాజుపేట గ్రామపంచాయతీ లో పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు కలసి కవాతు నిర్వహించామని సిఐ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఏటువంటి గొడవలు జరగకుండా ఉండేందుకు తామున్నామని భరోసా ఇస్తూ కవాతు నిర్వహించి ప్రజలతో మమేకమౌతున్నామన్నారు. పోలింగ్ రోజున శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు.అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పైన, పాతనేరస్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. గొడవలకు పాల్పడే వారు పోలీసుల నుండి తప్పించుకోలేరన్నారు. అనుమానిత ప్రాంతాలను అడుగడుగునా ఆకస్మిక తనిఖీలు చేపట్టామన్నారు. అన్నమయ్య జిల్లా ఏర్పడిన తర్వాత మొట్టమొదటి సారిగా జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి స్థానికులు సహకరించాలన్నారు.ఎస్ఐ హసావత్ డాక్టర్ నాయక్, హెడ్ కానిస్టేబుల్ కాటమయ్య, కానిస్టేబుల్ శంకరయ్య, కేంద్ర సాయుధ బలగాలు కలసి కవాతు నిర్వహించామని సిఐ తెలిపారు.

వైసీపీ పాలనలో ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ కరువు

టిడిపి అధికారంలోకి రాగానే బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం

రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు చమర్తి ఉద్ఘాటన

విశాలాంధ్ర-రాజంపేట:వైసీపీ పాలనలో ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ లేదని టిడిపి రాజం పేట పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వైసీపీ నాయకులు ప్రకృతి సహజ సంపద ఐన భూమి, ఇసుక దోపిడీలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వైసీపీ నాయకుల భూదాహానికి ల్యాండ్ టైటిలింగ్ యాక్టే నిదర్శనమని అన్నారు. రాజంపేట నియోజకవర్గంలోని ఒంటిమిట్ట కొత్త మాధవరం వద్ద చేనేత రైతు వైసీపీ నాయకుల భూ దోపిడీ కారణంగా మరణ వాంగ్మూలం రాసి కుటుంబంతో సహా ఆత్మహత్యకు పాల్పడ్డాడని, ఇలా వైసీపీ నాయకుల దౌర్జన్యాలకు, భూదాహానికి రాష్ట్రంలో ఎందరో రైతులు, సామాన్య ప్రజలు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, వారి ఉసురు వైసిపికే తగులుతుందని హెచ్చరించారు. పరిపాలన చేతకాక వైసిపి ప్రభు త్వం పేద ప్రజల భూములను ఆక్రమించుకునేందుకు ల్యాండ్ టైటిలింగ్ చట్టం తీసుకొచ్చి భూక బ్జాలకు మార్గం సుగమం చేసుకు న్నారని విమర్శించారు. పేద బడుగు బలహీన వర్గాలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని, బీసీల కొరకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావడం జరిగుతుందని తెలి పారు. ప్రజారక్షణ, సంక్షేమం టిడిపి తోనే సాధ్యమని, రాష్ట్ర ప్రజలు చంద్ర బాబు పాలన కోసం వేచి చూస్తున్నారని, రానున్న సార్వత్రిక ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపి రాష్ట్ర ప్రజలు టిడిపికే పట్టం కట్టడం ఖాయమని తెలియజేశారు.

25న శివాయంలో

చండి హెూమాలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఈనెల 25వ తేదిన సోమవారం పూర్ణిమ సందర్భంగా ఉదయం 6గంటలకు శివాలయంలో చండి హెూమము, పూజా కార్యక్రమాలు జరుగుతాయని శివాలయం చైర్మెన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ హెూమములు చేయించుకొని స్వామి వార్ల అనుగ్రహం పొందాలని, ఈ హెూమం చేయించుకోవాలి అనుకున్న వారు ముందుగా ఆలయ కార్యాలయంలో రుసుము చెల్లించి పేరు నమోదు చేసుకోవాలని కోరారు.

మతోన్మాద రాజకీయాల నుంచి దేశాన్ని కాపాడుకుందాం

భగత్ సింగ్ ఆశయాలను సాధిద్దాం :సీపీఐ జిల్లా కార్యదర్శి పివిల్ నరసింహులు

విశాలాంధ్ర-గాలివీడు: మతోన్మాద విద్వేష రాజకీయాల నుంచి దేశ భవిష్యత్తును కాపాడుకుందామని,భగత్ సింగ్ ఆశయాలను సాధిద్దామని అన్నమయ్య జిల్లా సీపీఐ కార్యదర్శి పివిల్ నరసింహులు పేర్కొన్నారు. శనివారం భగత్ సింగ్ ,రాజ్ గురు, సుఖదేవ్ ల సంస్మరణ దినాన్ని గాలివీడులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గురు వీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ దేశభక్తి స్ఫూర్తిని భగత్ సింగ్ సుఖదేవ్ రాజ్ గురు వారసత్వంగా నేటి యువత స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు. అతి చిన్న వయసులోనే దేశ స్వతంత్రం కోసం ప్రాణాలను తృణప్రాయంగా వదులుకున్న వారి త్యాగాలని, నేటి భారతదేశ యువత మరువరాదని కోరారు. నేడు మతోన్మాదం, విద్వేష రాజకీయాల ఆధిపత్యంలో దేశం నలిగిపోతున్నదని గుర్తుకు చేశారు. అధికారంలో ఉన్న బిజెపి మత విద్వేషాలు రెచ్చగొడుతూ తిరిగి అధికారాన్ని ఎలాగైనా సంపాదించాలని కుట్రలు చేస్తున్నదని,ఈ కుట్రల పట్ల దేశ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ భారత రాజ్యాంగం ప్రకారం లౌకిక ప్రజాస్వామ్య భావాలను కొనసాగిం చకుండా మత ఘర్షణలు మూఢనమ్మకాలను పెంచి పోషిస్తున్నదన్నారు. మొత్తం దేశ ఆర్థిక వ్యవస్థను గుత్త సంస్థలకు అప్పజెప్పి ప్రభుత్వం రంగ సంస్థలను కారు చౌకగా అమ్మి వేస్తున్నా, ప్రజలు మౌనంగా ఉండడం మన గొంతుకలను మనమే కోసుకున్నట్లు అన్నారు. కావున భగత్ సింగ్ ఆశయాలు నెరవేర్చాలంటే దేశ ప్రజలందరూ ఈ విధానాల పైన తిరుగుబాటు చేసి పోరాటాలు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సి.పి.ఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుధీర్ కుమార్, డిహెచ్ పీఎస్ నాయకులు హరి,చుక్క వీరభద్ర, నరసింహులు, గంగులయ్య, సుధాకర్, శ్రీనివాసులు, శంకర్, తదితరులు పాల్గొన్నారు.